303569

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 16—50
నెల చందా 4—50
మేనేజరు, ఆంధ్రపత్రిక.

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 15—12—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 251 6 పుటలు 12 పైసలు

ఇంటి ఇంటికును... ఇండియాలో మిక్కిలి ప్రజాదరణ పొందిన లాంపులు బెంగాల్ ఇండియాలో శ్రేష్ఠమైనది. జి.వి. పరశురామ్ అండ్ కో చిరుకాపూల్, హైదరాబాద్-4

సామూహికంగా శిస్తువసూలు నిలుపుదలకు ఉత్తర్వు అసాధ్యం

ముఖ్యమంత్రి స్పష్టీకరణ: తగుచోట్ల సానుభూతి చూపుతామని హామీ

చెల్లించగలవారు కూడా శిస్తు ఎగవేత: రెవిన్యూ మంత్రి తిమ్మారెడ్డి విమర్శ

అధికారులపై శాసనసభ్యుల ఆరోపణలు

హైదరాబాద్, డిసెంబరు 14

రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల పంటలు భూమి శిస్తు వసూలును నిలుపుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని నేడు రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు కోరగా కోరికను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తిరస్కరిస్తూ, "సామూహిక ఉత్తర్వు జారీచేయడం సాధ్యం కాదు"ని స్పష్టంచేశారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్థిరంగా వున్నదని, ఆయన అన్నారు. దాదాపు 25 కోట్ల రూపాయల మేరకు భూమిశిస్తు బకాయిలు వున్నవని చెబుతూ, యీ బకాయిలను ప్రభుత్వం వసూలు చేయగలగడానికి సభ్యులు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వాతావరణ పరిస్థితులు అత్యంత హీనంగా వున్నప్పటికీ, రెవిన్యూ అధికారులు రైతులను హింసిస్తూ, వారి ఆస్తులను పంటలను జప్తు చేస్తున్నందుకు ఆందోళన వ్యక్తం చేస్తూ పెక్కుమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి ఆయా సందర్భాలలో ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. ఈ పేరుకు కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ కోయంబత్తూరు పరిధిని మీరిపోయిందని, ముఖ్యమంత్రి చెప్పారు. కొంతకాలంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా వున్నందున 25 కోట్ల రూపాయల మేరకు భూమిశిస్తు బకాయిలు పేరుకు పోయిన విషయం తెలియదు. సభ్యులు ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించి ప్రభుత్వంతో సూచనలు చేయక పోతే సరిపోలేదు నిర్వహణ అసాధ్యం కాగలదని ఆయన అన్నారు.

ఆంధ్రమంత్రి రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కిస్తీ ఆలస్యం వరకు పంటలు జప్తు ఆపివేయవలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరిగిందని తెలియజేశారు. పేదరైతులు దెబ్బతిన్న సందర్భాలలో అధికారులు సానుభూతితో వ్యవహరిస్తారని, ఆయన సెలవిచ్చారు. కాని కొన్నిచోట్ల రైతులు కొందరు రైతులు అధికారుల దృష్టిలో వున్నా కొందరు రైతులు అధికారుల దృష్టిలో లేనందువల్ల ఇలాంటి సందర్భాలలో అధికారులు పరిశీలించకపోవడం జరుగుతున్నదని, ఇలాంటి సందర్భాలలో అధికారులు పరిశీలించకపోవడం జరుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు.

మంత్రి తన సెలవుమీద వెళ్లడంటూ పెక్కుమంది సభ్యులు చేసిన విమర్శలకు సమాధానమిస్తూ, నిజంగా శిస్తు వెల్లించలేని స్థితిలోవున్న రైతులనుకూడా అధికారులు యిబ్బందులకు చేయుచున్నారని, అత్యవసర సందర్భాలు యిలాంటివేనని వారు సర్దారు చేశారు.

శాసన సభ్యుడు శ్రీ లండాకారయ్యరెడ్డికి అధికారులు నోటీసు జారీ చేశారని స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ గౌతులచ్చన్న అన్నారు.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి జోక్యం చేసుకుంటూ, దానికి సంబంధించిన సమాచారం ఇవ్వగలరని అన్నారు.

పుట 4 చూడండి

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ సంగతి అసెంబ్లీలో ప్రశ్న

హైదరాబాద్, డిసెంబరు 14 : రాష్ట్ర మంత్రివర్గ విస్తరణను గురించి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ గొట్టిముక్కల అచ్చన్న (స్వం) ప్రస్తావించారు.

మంత్రివర్గ విస్తరణ ఉండదేనో సభ్యులు సంతోషపడవచ్చునా అని ఆయన అడుగగా, మంత్రి మీకు ఆహ్వానం వస్తుందిలెండి అని సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అన్నారు. (సభ్యుల నవ్వు).

ముఖ్యమంత్రి : సభా సమావేశాలు జరుగుతున్నప్పుడు మంత్రివర్గ విస్తరణ జరిగితే అందు గురించి తెలుసుకునే హక్కు సభకు ఉంది అని నవ్వుతూ క్లుప్తంగా జవాబిచ్చి కూర్చున్నారు.

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. కె. షా (కుడినుంచి మూడవవారు) ఈ నెల 10 వ తేదీన అఖిలభారత ఆరోగ్య కుటుంబ నియంత్రణ మహాసభను ప్రారంభించారు.

భరణాల రద్దు కేసు

నేడే సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

రాజభరణాల రద్దు కేసుపై సుప్రీంకోర్టు తన తీర్పును రేపు ప్రకటిస్తుంది.

దీనిలో అయిదు తీర్పులు ఇవ్వబడివుంటాయి. ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎమ్ హిదాయతుల్లా, న్యాయమూర్తులు జె. సి. షా, సి. కె. మిత్తర్, కె. ఎన్. హెగ్డే, ఎ. ఎన్. రేలు ఈ తీర్పులు ఇస్తారు. ఏడుగురు సభ్యుల ధర్మాసనం న్యాయమూర్తులు గల బెంచి ఈ కేసును విన్నది.

సంస్థా కాంగ్రెసు నుంచి మనూభాయ్ షా రాజీనామా

జనసంఘం, స్వతంత్ర పార్టీలతో ఎన్నికల సరుబాటుపై పార్టీ నిర్ణయానికి నిరసన

అహ్మదాబాద్, డిసెంబర్ 14 :

పార్లమెంటు సభ్యుడు శ్రీ మనూభాయ్ షా నేడు సంస్థా కాంగ్రెసునుంచి రాజీనామా చేశారు. స్వతంత్రపార్టీ, జనసంఘం వంటి పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవాలన్న పార్టీ నిర్ణయానికి నిరసనగా ఆయన రాజీనామా చేశారు.

శ్రీ మనూభాయ్ షా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్పకు తన రాజీనామా లేఖ పంపుతూ, భయోత్పాతం, నిస్పృహ కారణంగా ఇతర పక్షాలతో పొత్తు కుదుర్చుకొనే విధానాన్ని పార్టీ నాయకత్వం అవలంబిస్తున్నదని ఆరోపించారు. ఇటువంటి విధానం వల్ల ప్రజాస్వామ్యంకాని, దేశంకాని రక్షింపబడదని, పైగా ఇటువంటి పొత్తు వల్ల దేశంలోని ప్రజాస్వామ్య శక్తులు బలహీనమై, దేశంలో మరింతగా దవర్జన్య చర్యలు, మతవర్గ కలహాలు చెలరేగే పరిస్థితులకు దారితీస్తుందని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి పదవినుంచి శ్రీమతి గాంధిని తొలగించడం ఒక్కటే కార్యక్రమంగా పెట్టుకున్న పార్టీ పైఖరి విప్లవకరమైనదని శ్రీ మనుభాయ్ షా తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

సభ్యత్వానికి, పార్టీలోని అన్ని పదవులకు తన రాజీనామాను పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించిన శ్రీ మనుభాయ్ షా ఒక పత్రికా సమావేశంలోనూ, సంస్థా కాంగ్రెసు నుంచి రాజీనామా చేసిన తాను, తన సహచరులు కొత్త కాంగ్రెసులో చేరాలని అనుకుంటున్నట్లు తెలియజేశారు.

సంస్థా కాంగ్రెసు అభివృద్ధి నిరోధక, ప్రజాస్వామ్య వ్యతిరేక పక్షాలతో కలసి తన ప్రలోభపడ్డదని రాజకీయ తీర్మానంపై ఎ.ఐ.సి.సి. చేసిన తాజా తీర్మానం, సీనియర్ నాయకులు చేసిన ప్రసంగాలు స్పష్టంగా బుజువు చేస్తున్నవని శ్రీ షా తన లేఖలో పేర్కొన్నారు.

ఈ తీర్మానాన్ని, పార్టీ అధ్యక్షునితోసహా నాయకులు చేసిన ప్రసంగాలు పరిశీలించిన తర్వాత సీనియర్ నాయకుల మనసులో ఉన్న లక్ష్యాలు ఏమిటనుకోకుండా తాము నిరోధించి తీరాలనుకున్నామని ఆయన చెప్పారు. రాజీనామా చేసే వారంతా త్వరలో తాలూకా, జిల్లా స్థాయిలలో సమావేశం జరిపి తమ భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి నిర్ణయం చేయగలరని ఆయన చెప్పారు.

పార్టీలోని కొన్ని ప్రాంతాలలో మూడు రోజులపాటు పర్యటించి అక్కడకు తరిగి వచ్చిన శ్రీ షా సంస్థా కాంగ్రెసునుంచి వైదొలగవలసిందిగా ఒత్తిడి తీసుకొస్తున్నారని, కాంగ్రెసు నాయకులందరికీ విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర ఇండియా ఉద్యమంలోనూ తాము ఏ అభిప్రాయంతో ఉండేవారమో అదే అభిప్రాయంతో ఇప్పుడు రాజీలేకుండా వున్నామని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ, జనసంఘంలతో ఏదో రకమయిన పొత్తు లేనిదే సంస్థా కాంగ్రెసు సమర్థంగా పనిచేయజాలదన్న వాదాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, మన సిద్ధాంతాలు, విధానాలు, కార్యక్రమాలతో పూర్తిగా సంబంధం లేని సిద్ధాంతాలు, విధానాలు, కార్యక్రమాలు గల పార్టీలతో కలసి పనిచేయడం తప్పని పరిస్థితి గనుక ఏర్పడితే, అవిభక్త కాంగ్రెసు విధానాలు, సిద్ధాంతాలు, కార్యక్రమాలను అనుసరిస్తున్న ప్రధానివర్గం కాంగ్రెసు సహకారం కోరడం మంచిదని ఆయన చెప్పారు.

ఉభయ కాంగ్రెసుపార్టీల మధ్య సమైక్యత నెలకొనాలన్న తన కోర్కెను శ్రీ షా పునరుద్ఘాటిస్తూ, అధ్యతనభావితో ఇది సాధ్యం కానిచో, నాయకుల విద్వేష ప్రచారం ద్వారా ఆ రెండు పార్టీల మధ్య తత్వభేదం పెంచుకొనడానికి బదులు ఒకదానికొకటి సన్నిహితంగా ఉన్న ఈ రెండు కాంగ్రెసులు తమ మధ్య పొత్తుసుగాని లేక కలిసి పనిచేయడానికి అనుకూలమైన ఏర్పాట్లనుగాని చేసుకొనడానికి ప్రయత్నించాలని అన్నారు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో పొత్తుకు సంబంధించి ఈ నెలలో గుజరాత్ సంస్థా కాంగ్రెసు కార్యకర్తలలో పెక్కుమందిని పక్కకు పిడిచిపెట్టగలరని కూడా శ్రీ షా చెప్పారు.

సోషలిస్టు, ప్రజాస్వామ్య శక్తులు, మతతత్వానికి తావు లేని శక్తులను ఎట్టిష్టం చేయనిదే కొత్త కాంగ్రెసులో చేరలని తాము అనుకుంటున్నామని ఆయన చెప్పారు. రాజీనామా చేసే వారంతా త్వరలో తాలూకా, జిల్లా స్థాయిలలో సమావేశం జరిపి తమ భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి నిర్ణయం చేయగలరని ఆయన అన్నారు.

పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలపై నిర్ణయం జరగలేదు

ఒకవార్తా పత్రిక వార్తపై రఘురామయ్య ఖండన: ప్రధానమంత్రి ప్రకటన చేయాలని లోక్‌సభ సభ్యుల పట్టుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

మధ్యంతర ఎన్నికలు జరుగబోతున్నాయేమో తెలపాలని ఇవ్వాళ లోక్‌సభలో ప్రతిపక్షాలన్నీ గట్టి పట్టుపట్టాయి. అయితే పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రఘురామయ్య పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలు జరపాలని ఉన్నతస్థాయిలో నిర్ణయం జరిగిందంటూ ఒక వార్తాపత్రిక ప్రచురించిన వార్త పూర్తిగా అబద్ధమని ప్రభుత్వం తరఫున ఈ సంగతి చెబుతున్నానని స్పష్టంగా ప్రకటించారు.

ఆయన చెప్పారు.

పార్టీలోని కొన్ని ప్రాంతాలలో మూడు రోజులపాటు పర్యటించి అక్కడకు తరిగి వచ్చిన శ్రీ షా సంస్థా కాంగ్రెసునుంచి వైదొలగవలసిందిగా ఒత్తిడి తీసుకొస్తున్నారని, కాంగ్రెసు నాయకులందరికీ విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర ఇండియా ఉద్యమంలోనూ తాము ఏ అభిప్రాయంతో ఉండేవారమో అదే అభిప్రాయంతో ఇప్పుడు రాజీలేకుండా వున్నామని ఆయన అన్నారు.

ఎ. ఎస్. పి. వర్గం నాయకుడు ట్రిపాఠీ "ప్రధాన మంత్రి ప్రకటన కూడా పరిస్థితి సందిగ్ధంగా ఉన్నదని అన్నారు. ఈ విషయంలో ప్రస్తుత సమావేశంలో ప్రధానమంత్రి ఒక ప్రకటన చేయాలని సభ్యులు పట్టుబట్టారు. ప్రధానమంత్రి సమక్షంలో శ్రీ రఘురామయ్య ఈ ప్రకటన చేశారని సభపట్ల శ్రీ ధిల్లాన్ అన్నారు. కూడా ప్రధానమంత్రి ప్రకటన చేయాలని సభ్యులు కోరారు.

అసలు ఈ విషయం ఏమాత్రం లోక్‌సభలో ప్రతిపక్షనాయకుడు ఛౌ రామభాగ్‌సింగ్ లేవనెత్తారు;; పార్లమెంటు రద్దు కాబోతున్నదని జాతీయ వార్తాపత్రికలు ప్రచురించాయి. నేను ఈ విషయం ఏమిటో తెలుసుకోవలసి అని ఛౌ రామభాగ్‌సింగ్ అన్నారు.

మరికొంత ప్రతిపక్ష నాయకులుకూడా రామభాగ్‌సింగ్‌తోపాటు, ఈ విషయమై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని కోరారు. ఇలా కోరినవారిలో శ్రీయుతులు ఎమ్. జి. రంగా (స్వ.పా.) బంగారిసిదోక్ (బ. సం.) శ్రీ ఎస్. కె. ద్వివేదీ (ఎస్. ఎస్. పి.) హరేకృష్ణ ముఖర్జీ (ఎ. సి. ఐ.) ఉన్నారు. సభ్యులందరు ఎన్నికలకు సిద్ధమవడానికి ప్రతిపక్షాలు సర్వసంసిద్ధంగా ఉన్నాయని, కనుక అసలు పరిస్థితి ఏమిటో ఇవాళే తెలపాలని వారడిగారు. లోక్‌సభ సమావేశం అవుతుండగా ఇటువంటి విషయాలు జరుగుతుండడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని సభ్యులు కోరారు.

ఏడూ నదళం పైలట్లచే అవ్రో విమానాల నిర్వహణ

బొంబాయినుంచి 2 విమానాలు ప్రయాణం

బొంబాయి, డిసెంబరు 14:

వైమానిక దళానికి చెందిన పైలట్లు నేటి ఉదయం ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు సంబంధించిన రెండు హెచ్. ఎస్—748 విమానాలను ఇక్కడి నుంచి భావనగర్‌కు, మంగళూరు—కొచ్చిన్‌లకు నడిపారు.

అవ్రో విమానాలు సంతృప్తికరంగా పని చేయడం లేదన్న కారణంపై ఆ విమానాలను నడపడానికి ఎయిర్‌లైన్స్ పైలట్లు నిరాకరించడంవల్ల వైమానిక దళం పైలట్లు సహాయాన్ని కోరారు. ఈ పైలట్లు ఇక్కడి నుంచి నడిపిన మొదటి రెండు విమానాలు.

భటిండా నుంచి ఇక్కడికి నిన్న ఆరుగురు వైమానిక దళపైలట్లు వచ్చారు. ఇందు వల్ల బొంబాయినుంచి మూడు అవ్రో విమానాలు నడిపే పైలట్లు కలుగుతుంది.

ఎయిర్‌లైన్స్ విమానాలను నడపడానికి వైమానికదళం పైలట్లను నియమించడం యిది మొదటిసారి.

పైలట్లనడమ్మను పరిష్కరించడానికి పౌర విమానయాన శాఖ మంత్రి డాక్టర్ కర్ణ్ సింగ్ జీవిమాలిక నిన్నరాత్రి ఢిల్లీలో ప్రయత్నించారు. కాని ఫలించలేదు. నిన్న ఆయన వైమానిక సంస్థ సిబ్బంది సంఘం, నిపుణుల సంఘం ప్రతినిధులను కలిసికొన్నారు. సమ్మెను తీవ్రతరం చేయవలసి వారు మంత్రికి హామీ ఇచ్చారు.

ముద్రాసు-హైదరాబాద్ సర్వీసు ప్రారంభం

ముద్రాసునుంచి మధురై, తిరువేంద్రం మీదుగా కొచ్చిన్‌కు నేడు అవ్రో విమానం నడిపారు. విమానంబాకంపుంచి హైదరాబాద్‌కు ఒక కారవెళ్లి విమానం ఉదయం 10 గంటలకు బయలుదేరింది.

మద్రాసు ప్రాంతంలోని వైమానిక సంస్థ ఉద్యోగులు నేడు సానుభూతి సమ్మె చేస్తున్నందున మద్రాసులోని కంట్రోలు అధికారులు పర్యవేక్షించారు. సాలాతక్కువమందితోనే అధికారులు మరుల జరుపుతున్నారు.

కచ్చతీవు దీవిపై అధిపత్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 14: కచ్చతీవుదీవిపై ఆధిపత్యం సమస్య గురించి భారత్, శ్రీలంకల సర్వ అధికార స్థాయిలోను, రవత్వ స్థాయిలోను చర్చలు కొనసాగుతున్నవి.

నేడు లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ శ్రీ ఎస్. కె. తపురియా ప్రశ్నకు సమాధానంగా పై విషయం తెలియజేశారు.

కేంద్రమంత్రి మోహన్‌బార్యకు, కుమారునికి కత్తిపోట్లు

కలకత్తాలో దుండగుల చర్య: కుమారునికి తీవ్రగాయాలు తగిలినట్టు పోలీసుల వెల్లడి

కలకత్తా, డిసెంబరు 14

కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి (శ్రీ) పరిమల్ ఘోష్ ఎతిమణి శ్రీమతి మాధురీఘోష్‌ను, వారి కుమారుడు శ్రీ దీప్తిమన్‌ఘోష్‌ను ఇద్దరు దుండగులు కొందరు కత్తితో పొడవడంతో, వారికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

ఈ సంఘటన నేటి ఉదయం జరిగింది. ఉత్తరకలకత్తాలోని సెవెన్‌టాంక్స్ సందులో వారి నివాస గృహంలోనికి కొందరు గుండ్లు ప్రవేశించి, శ్రీమతిఘోష్‌ను, శ్రీ దీప్తిమన్‌ఘోష్‌ను కత్తితో పొడిచారు.

శ్రీమతి ఘోష్‌కు తగిలిన గాయాలు స్వల్పమైనవేనని, కాని శ్రీ దీప్తిమన్‌కు తగిలినవి తీవ్రమైనవని పోలీసులు చెప్పారు. ఘోష్ సంతానులకు శ్రీ దీప్తిమన్ ఒక్కడే కుమారుడు.

శ్రీమతి మాధురీఘోష్ సోదరి పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ ఇల్లు మొదలు తలుపుతట్టి ఇద్దరు అరడజను మంది వచ్చి శ్రీ దీప్తిమన్ పై కత్తులు దూశారని చెప్పారు. ఆ సమయంలో ఫలహారాలు తయారు చేస్తున్న శ్రీమతి మాధురీఘోష్ తమకుమారుని కేకలువిని మేడపైకి రావడంతో ఆమెను కూడా పొడిచారు.

శ్రీమతి మాధురీఘోష్ వయస్సు 44 సంవత్సరాలు, శ్రీ దీప్తిమన్ వయస్సు 23 ఏళ్ళు.

శ్రీ దీప్తిమన్ రక్తమడుగులో పడిఉండగా ఆయనను, ఆయన తల్లిని వారి ఇంటిలోని ఇతరులు దక్షిణ కలకత్తాలోని ఒక ఆసుపత్రిలో చేర్చారు.

శ్రీమతి ఘోష్‌కు చేతి పైన, తొడ పరిసరాలలోను తగిలాయనీ, ఆమె కుమారునికి తలపైన, గొంతుకవద్ద గాయాలు తగిలాయనీ ఆసుపత్రివర్గం వారు చెప్పారు. ఈ గాయాలమీద చూస్తే దుండగులు కత్తులను పదవరంతో కబేళా కత్తులను ఉపయోగించినట్లు భావిస్తున్నారు.

శ్రీ దీప్తిమన్‌కు రక్తం ఎక్కించినట్లు శ్రీమతి ఘోష్ సోదరి చెప్పారు.

అమరజీవి శ్రీ పాటి శ్రీరాములు వరంతి

నేడే మౌన ప్రార్థనలు

హైదరాబాద్, డిసెంబరు 14 : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల నిరాహార దీక్ష అనంతరం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు స్మారకార్థం 15 వ తేదీ ఉదయం 11 గంటలకు రెండు నిముషాల మౌనం పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ ప్రకారం ప్రతి ఒక్కరు మౌనం పాటించడానికి జంటనగరాలలో ఏర్పాట్లు జరిగాయి.

రాష్ట్రంలో టెర్రఫ్యాక్టరీ: కేంద్రంచే త్వరలో తొలి అనుమతి

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 14 : ఆంధ్రప్రదేశ్‌లో సైనాన్ ఫలమెంట్‌దారం ఫ్యాక్టరీ, ఆటో మోబైల్ టైర్లు, ట్యూబ్‌ల ఫ్యాక్టరీ స్థాపనకు తొలి అనుమతి పత్రంకోసం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ కేంద్రానికి దరఖాస్తు పెట్టుకున్నదని, పారిశ్రామికాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

టైర్లు, ట్యూబుల ఫ్యాక్టరీకి అనుమతి పత్రం జారీ చేయబడుతున్నదనీ సైనాన్‌ఫలమెంట్ కర్మాగారం విషయంలో నిర్ణయం చేయవలసి వున్నదని, ఆయన చెప్పారు. ఆసాన్‌తో సహా వివిధ దేశాలనుండి సహకారం సంపాదించే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం ఆన్వేషిస్తున్నదని ఆయన తెలిపారు.

ఉండి ఉపఎన్నికలో కొత్త కాంగ్రెసు ఘనవిజయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 14: పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసన సభకు నిన్న జరిగిన ఉప ఎన్నికలో కొత్త కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి కె. అండాళ్లమ్మ 30 వేలకు పైగా వోట్ల అధిక్యతతో గెలుపొందారు.

శ్రీమతి అండాళ్లమ్మకు 43731 వోట్లు, ఆమె ప్రత్యర్థి ఇండిపెండెంటుగా పోటీ చేసిన శ్రీ గోకరాజు శ్రీరామరాజుకు 13,36 వోట్లు వచ్చాయి. 116ర వోట్లు చెల్లలేదు.

శ్రీ కె. కనుమేశ్వరరావు మృతివల్ల ఈ ఉప ఎన్నిక జరిగింది. శ్రీమతి అండాళ్లమ్మ శ్రీ కనుమేశ్వరరావు సతీమణి.

కొత్త కాంగ్రెస్ అభ్యర్థిని నియోజకవర్గంలోని వోటర్లు అత్యధికసంఖ్యాకమైన వోట్లతో ఇండిపెండెంట్ విజయాన్ని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి వారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతావాదాలు తెలియజేశారు. వ్యవస్థా కాంగ్రెస్, జనసంఘం, స్వతంత్ర పార్టీ కొన్ని సభ్య ప్రతిపక్షాలు కలిసి పనిచేసి, స్వతంత్రంగా పోటీచేసిన వారిని నెగ్గించడానికి అంటాలు పడినా, ప్రజలు కొత్త కాంగ్రెస్ విధానాలను ఆమోదించి, అందులో గొప్ప విశ్వాసాన్ని వెల్లడించినందుకు ప్రజలకు, కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు తమ కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రతిపక్షాలు అంతాకలిసి పనిచేసినప్పటికీ అధికార పక్షం డబ్బు, అధికారం వినియోగించి వ్యవహరించిన సందర్భంలో కాంగ్రెస్ అభ్యర్థిని నోడించేటంత ప్రబోధం కలగజేయలేకపోయిన పని ఒప్పుకున్నారు.

జనవరిలో ఉస్మానియా స్నాతకోత్సవం

హైదరాబాద్, డిసెంబరు 13: ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం జనవరి 23న జరుగుతుంది. కిందటి దఫా స్నాతకోత్సవ పథ 1969 నవంబరు 15 వ జరిగింది.

వేలం నోటీసు

శ్రీ కోనేరు కోటయ్య కో ఆపరేటివు మార్కెటింగు సొసయిటీ లిమిటెడ్ నెం. బి 48 అమలాపురం తేది 10—12—70

వేలం నోటీసు

పై సొసయిటీ తాలూకు Massey Ferguson35....1962 మోడలు ఎ.పి.పి. నెం. 4397 రు ట్రాక్టరు, ఎ.పి.పి. నెం. 4584 రు ట్రెయిలరు, నాగళ్ళు వగైరాలతో నవు తి. 24—12—70 తేదిమధ్యాహ్నం 2 గంటలకు అమలాపురంలో సొసయిటీ ఆవరణలో బహిరంగవేలములో అమ్మబడును గాన వేలం పాటలో పాల్గొనువారు వేలము టయు మునకు 2 గంటలు ముందుగా రు.1200లు ధరావత్తుడిపాజిట్టుకట్టవలెను. వేలం పాట ఎవరి పేరున భాయపర్చబడునో వారు పాట ముగిసినవెంటనే పాట మొత్తములో ¼ వంతు (డిపాజిట్టు మొత్తముతో సహా) చెల్లించవలెను. శేషించిన మొత్తము 30—12—70 తేది లోగా చెల్లించి ట్రాక్టరు ట్రయిలరు వగైరాలు డెలివరీ తీసుకొనవలెను. పదరు ప్రకారం పూర్తి మొత్తమును చెల్లించని ఎడల డిపాజిట్టు మొత్తము ఫర్ఫీట్ చేయబడును. ఇందుకు సంబంధించిన యితర విషయములు సొసయిటీ ఆఫీసునుండి ఆఫీసు పనివేయువేళలలో తెలుసుకొనవచ్చును. కారణము తెలియజేయవలసిన అవసరము లేకుండగానే వేలంపాట యే స్టేజిలోనైన నిలుపు చేయుటకుగాని రద్దు చేయుటకు గాని ఈసొసయిటీవారికి పూర్తి అధికారము కలదు.

(సం) రుద్రరాజు వుల్లంరాజు
కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

శ్రీశైలంహైడ్రోఎలెక్ట్రిక్ ప్రాజెక్టు మెకానికల్ వర్క్స్ టెండరునోటీసు No. TP/2/70-71

దాలు చేయవలసిన ఆఖరు తేది వేళ: 21—1—1971 సా. 3 గంటలు

వివిధ పరిమాణములగల రబ్బర్ కన్వేయర్ బెల్టులు సప్లయి చేయుటకై సూపరింటెండింగ్ ఇంజనీరు, మెకానికల్ వర్క్స్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలండామ్ పూర్వు పోస్టు, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే సీల్డు టెండర్లు తేది 21—1—1971 సా: 3 గంటల వరకు అందుకొనబడి, అదే దినము సా: 4 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్ళు, ఇతర డాకుమెంట్లు కావలసినవారు యీ ఆఫీసునుండి, పనివేళలో 30—12—1970 ఉ: 11 గంటలనుండి 18—1—1971 వరకు సెట్టు ఒకటికి రు 10—30 (పది రూపాయలు మరియు ముప్పది పైసలు మాత్రం) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మోద పే&అకౌంట్స్ ఆఫీసరు, శ్రీశైలం ప్రాజెక్టు వారికి శ్రీశైలం ప్రాజెక్టు టవున్‌షిప్ నందలి స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాయందు చెల్లించబడునట్లు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి, పొందవలెను. టెండరు షెడ్యూళ్ళు ఖరీదు తిరుగు జమ యివ్వబడదు. కాని టెండరు షెడ్యూళ్ళు సప్లయి చేయునప్పుడు లేక, నిర్వహణ ఖర్చుమీద మూలంగా యీ టెండరుపిలుపు రద్దు చేయబడినప్పుడు మాత్రం టెండరు షెడ్యూళ్ళ ఖరీదు తిరుగు జమయివ్వబడును.

ఏ. జి. రఘో తమరావు
సూపరింటెండింగ్ ఇంజనీరు,
మెకానికల్ వర్క్స్, శ్రీశైలంప్రాజెక్టు,
కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

కర్నూలు మునిసిపాలిటీ - టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు, యీ దిగువ సంతకము దారునిచే, తేది 28—12—1970 సా. 4 గంటలవరకు సీల్డు టెండర్లు అందుకొనబడి, సదరు టెండర్లు, అదే దినము సా. 4—30 గంటలకు తెరువబడును. టెండరు షరతులు మరియు షెడ్యూళ్లు, కావలసినవారు మునిసిపల్ ఇంజనీరువారినుండి, తేది 21—12—70 మొదలు 26—12—70 తేదివరకు సా. 3 గంటలు మొదలు 5—00 గంటలవరకు పొందవచ్చును.

వరుస నెంబరు [1]	పని వివరము [2]	ఎస్టిమేటు మొత్తము [3]	ఇ. ఎం. డి. మొత్తం [4]	టెండరు షెడ్యూలు ఖరీదు [5]
		రు.	రు.	రు.
1.	అస్టాల్ట్ రోడ్లకు మరామత్తులు చేయుట [3 రోడ్లు]	50,000	2,500	28—56
2.	సి.సి. పైకప్పు చేయుట [2 రోడ్లు]	19,900	995	10—20
3.	మురుగుకాలువల మరామత్తులు, లండ్ నిర్మాణము చేయుట [7 డ్రెయినులు.]	64,900	3,245	58—95
4.	80/100 గ్రేడ్ బిటుమన్ మరియు ఆర్.సి. III సప్లయి చేయుట.	20,800	1,040	15—30
5.	ఆఫీసు భవనమునకు వివిధ పరిమాణములలో ఎం. ఎస్. రాడ్లు సప్లయిచేయుట	3,000	150	3—06
6.	1970-71సంవత్సరమునకు లిక్విడ్ క్లోరిన్ సప్లయి చేయుట.	5,000	250	5—10
7.	వీధి లైటింగు పనులకు టి.ఎల్.ఫ్లూరెసెంట్ ట్యూబులు,స్టార్టర్లు,చోకులు, మరియు స్క్రూ టైపు హోల్డర్లు జిత్తులు సప్లయి చేయుట.	26,000	1,300	10—20
8.	ఆర్. సి. సి. వలయపు పెద్ద తొట్లు సప్లయి చేయుట.	14,100	705	10—20
9.	టౌను మ్యూ రహదార్ల కన్సిస్టెంటికి 1:3 దామాషాను సిమెంటు పాయింటింగుతో 1½" నుండి 2" మందము వరకుగల నాపరాయి కాలిబాటలు ఏర్పాటు చేయుట	1,43,100	7,155	132-60
10.	ఎల్. టి. లైనింగ్ పనులకు బి.ఎస్.ఎస్. స్థాయికి సరిపోవు 24 నుండి 27 అడుగులుగల మైల్డ్ స్టీల్ ట్యూబులర్ పోల్సు సప్లయి చేయుట [ఇందుకు సంబంధించిన యితర వివరములకు కర్నూలు మునిసిపల్ ఇంజనీరుతో సంప్రదించవలెను]	25,000	1,250	25—50
11.	వివిధ రకములైన వ్యాసముగల జి. ఐ. పైపులున్ను, సి. ఐ. స్పెషల్సున్నూ, నీటి సప్లయి డిస్ట్రిబ్యూషన్ పనులకై సప్లయి చేయుట.	5,000	250	5—10

కర్నూలు మునిసిపాలిటీ, కర్నూలు.

వి. తాండవకృష్ణ,
మునిసిపల్ ఇంజనీర్ అండ్ కార్యదర్శి.

అక్విజిషన్ కమిటీ ఆఫ్ ది సాలార్‌జంగ్ బోర్డు హైదరాబాద్

13—12—1970 తేదీన జరుగవలసి ఉన్న సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు యొక్క అక్విజిషన్ కమిటీ మీటింగ్ 19—12—70 తేదీ ఉదయం 11 గంటలకు సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు గదిలో జరుగును. అందులో ఆర్టు ఆబ్జక్టు సెలెక్షన్ జరుగును. ఇతర వివరములలో మార్పులేదు.

davp - 791/(4)70

అనంతపురం డివ్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ మరియు Arbitrator గారి కోర్టులో Claim No. 134/70—71

వాది: బిజినెస్ మేనేజరు, అనంతపురంజిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, అనంతపురం.

ప్రతివాది: గెల్లి సూర్యప్రకాశము, S/o శ్రీమతి గెల్లి లక్ష్మీదేవమ్మ, అనంతపురం.

వాది పరం ప్రతివాదికి నోటీసు

పై నెంబరులో ప్రతివాది యివ్వవలసి యున్న మొత్తం రు. 8271-26 అకు దావా వేసినారు. ప్రతివాది హాజరగుటకు వాయిదా 28—12—70 సా. 3 గంటలకు అయి వున్నది. అక్షేపణలు వున్నయెడల పై తేదీనాడు పై కోర్టులో సా. 3 గం.లకు హాజరు అయి తెలుపుకోవచ్చును లేనియెడల ఎక్స్‌పార్టీగా తీర్మానము చేయబడును.

|సం| పి. స్వామిదాస్,
అనంతపురం, } డివ్యూటీ రిజిస్ట్రార్ అఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్.
తేది 8.12.70

మా మిత్రులకు మరియు కొత్తవినియోగదారులకు రాజస్థాన్ స్టేట్ లాటరీ టిక్కెట్స్ కూపంలోనే వుంటాయి మొదటి బహుమతి రు పదిలక్షలు డ్రా తేదీ: 1—1—71 టిక్కెట్ రు. 1/-

రోజువారి డ్రా ఫలితములు
డ్రా తేదీ: 12—12—70.
రు 5000 పైనెంబరు. ఎస్.37 418
రు 500 పైజాబితాలోని నెంబరు (7)
బి. 537751 బి. 657033
ఎ. 818596 హెచ్.318680
ఎ. 298581 హెచ్.828980
డి. 614761
పైనంబర్లు యితర సీరీస్‌నందున్న ఒకటికి రు 50 వంతున 56 కన్‌సోలేషన్ ప్రైజులు.
డైరెక్టర్ స్టాల్ సేవింగ్స్ అండ్ ప్రైవేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

ప్రాంతీయభాషలలో విద్యాబోధన

విద్యాప్రమాణాల పతనాన్ని అరికట్టడానికి సరైనమార్గమనిమంత్రివాసుదేవరావువివరణ

కర్నూలు, డిసెంబరు 14: విద్యాప్రమాణాల పతనాన్ని అరికట్టడానికి ప్రాంతీయ భాషలలో విద్యా బోధన జరపడం మినహా మరో మార్గం లేదని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి శ్రీ ఆక్కిరాజు వాసుదేవరావు ఇక్కడ చెప్పారు.

మొన్న ఇక్కడ ఏర్పాటయిన సప్తమ ఆంధ్రప్రదేశ్ ఆంజుమాన్ తరాక్కీ ఉర్దూ మహాసభ రెండు రోజుల సమావేశానికి శ్రీ వాసుదేవరావు ప్రారంభోత్సవంచేస్తూ, భావోద్రేకాలకు, సంకుచితత్వాలకు లోను కాకుండా విద్యార్థులు తీసుకొనడంద్వారా సరిఅయిన మార్గ నిర్దేశకత్వం నెరపడంలో ఆంజుమాన్ వంటి సంస్థలు తోడ్పడాలని ఆయన చెప్పారు.

ఉర్దూ అనేది ముస్లింల గుత్తాధిపత్యం గల భాష కాదని, అలాగే తెలుగు అనేది హిందువులకు గుత్తాధిపత్యం గల భాష కాదని, ఉర్దూ భాష పెక్కుసంవత్సరాలుగా హిందుస్తానీ భాషతో కలసి ఉనికిలో వున్నదని ఆయన అన్నారు.

వీధులలో బడి ఆందోళన చేయడం తగదని, దీనివల్ల వారి ప్రయోజనమే దెబ్బతింటుందని ఆయన సలహా యిచ్చారు. రాజకీయ శక్తులు దేశ నిత్య సమస్యలను పరిష్కరించడం పోయి, ప్రజల దృష్టిని వేరు సమస్యలవేపు మళ్లింపజేసి సంక్షోభాన్ని, అందరగోళాన్ని సృష్టించడం పట్ల ఆయన చారాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తెలుగుకు ఇచ్చిన ప్రతిపత్తి ఉర్దూకు కూడా భిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

కార్యదర్శి శ్రీ హబీబుల్ రహమాన్ స్వాగతం పలుకుతూ, ప్రభుత్వం అనుసరిస్తున్న త్రిభాషా సూత్రం ఉర్దూ పిల్లలకు అగినది కాదు అని, దీనిని సవరించాలనిన్నారు. ఉర్దూదు విశ్వవిద్యాలయాలు కూడా తెలుగులో బోధన జరపాలని నిర్ణయించడం, ఉర్దూ గురించి ఏమీ చెప్పక పోవడం విచారకరమన్నారు.

సభకు మాజీ మంత్రి శ్రీ అహ్మద్‌ఆలీఖాన్ అధ్యక్షత వహించారు. ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ సంపిర్‌ఖాన్ స్వాగతం పలికారు. రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలలు సంతృప్తికరంగా లేవని, తగినంత మంది ఉపాధ్యాయులు కూడా లేరని, దీనివల్ల కలిగే విషమ పరిణామాలనుంచి బాలలను కాపాడాలని కోరుతూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్రంలో 17 జిల్లాలలోనుంచి 150 మంది ప్రతినిధులు హాజరయినారు. (స్వ. వి.)

అంతర్ కళాశాల వక్తృత్వ పోటీలు

గుంటూరు వైద్య కళాశాలకు ప్రథమ బహుమతులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 14: స్థానిక హిందూ కళాశాల వక్తృత్వ సంఘంఆధ్వర్యాన రెండు రోజుల అంతర్ కళాశాల ఆంగ్ల, తెలుగు వక్తృత్వ పోటీలు నిర్వహింపబడినవి. ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల ప్రాంతాలనుండి వివిధ కళాశాలలవారుఇందులో పాల్గొన్నారు.

మొదటిరోజున ఆంగ్లంలో వక్తృత్వ పోటీలు జరిగాయి. హిందూకళాశాల పాత వర్గం కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఆర్. పంతులు ఈ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ వై. ఎస్. ఆర్. చంద్రదన్ అధ్యక్షత వహించారు. వక్తృత్వ సంఘం అధ్యక్షులు శ్రీ జి. ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు.

"భారత దేశంలో కొత్త రాష్ట్రాల ఏర్పాటు చేయడం దేశ ప్రయోజనాలకు శ్రేయస్కరంకాదు" అనే అంశంపై చర్చ జరిగింది. ఆంగ్లంలో జరిగిన ఈ పోటీకి శ్రీ పి. వి. ఎస్. ధన్, శ్రీ బి. గోవిందరావు, కుమారి పి. లీలావతి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విద్యార్థి కార్యదర్శి శ్రీ డి. రవీంద్రనాథ్ ప్రముఖులనుండి వచ్చిన సందేశాలు చదివారు. సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. పి. రాజారావు వందన సమర్పణ చేశారు. ఈ పోటీలో గుంటూరు వైద్య కళాశాల జట్టుకు ప్రథమ, బహుమతి ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ కళాశాల జట్టుకు ద్వితీయ బహుమతి లభించాయి. వ్యక్తిగత ప్రథమ బహుమతి శ్రీ ఎం. దత్తాత్రేయులు (గుంటూరు వైద్య కళాశాల) ద్వితీయ బహుమతి శ్రీ ఎ. ఎస్. చబక్రి (గుంటూరు పాస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రం) కి లభించాయి. ఉత్తమ వక్తకు బహుమతి కుమారి టి. జ్యోత్స్నా రావుకు లభించింది. విషయాన్ని వివులంగా వివరించిన వక్తలుగా శ్రీ ఎం. నరసింహప్పు, టి. ఎస్. వెంకటరత్నం (తిరుపతి) లకు బహుమతి లభించింది. కుమారి ఎం. భాస్కరలక్ష్మి (డి. కె. డబ్ల్యు. కళాశాల నెల్లూరు) ఎం. సి. రాజ (ఎ. ఎస్. కాలేజి, గుంటూరు) ప్రత్యేక బహుమతులు పొందారు.

రెండవరోజు జరిగిన తెలుగు వక్తృత్వపోటీలకు హిందూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. రమణారావు అధ్యక్షత వహించారు. నేటి ప్రభుత్వ విధానాలను బట్టి కళాశాలను జాతీయం చేయుట యోగ్యకరము అనే అంశంపై పోటీ జరిగింది. శ్రీ టి. తాతయ్య చౌదరి, శ్రీ కె. బసివిరెడ్డి, శ్రీమతి కె. సరోజినీదేవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. శ్రీ జి. ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు.

గుంటూరు వైద్య కళాశాల జట్టుకు ప్రథమ బహుమతి, గుంటూరు హిందూ కళాశాల జట్టుకు ద్వితీయ బహుమతి లభించాయి. వ్యక్తిగతంగా ప్రథమ బహుమతి శ్రీ కె. హరనాథ్ (ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు) ద్వితీయ బహుమతి శ్రీ వై. రామరాజు భూషణుడు (గుంటూరు వైద్య కళాశాల)కు లభించాయి. ఉత్తమ మహిళా వక్త బహుమతి కుమారి ఎం. భాస్కరలక్ష్మి (డి. కె. డబ్ల్యు. కళాశాల, నెల్లూరుకు) లభించింది. శ్రీ పి. రాజేంద్రకుమార్ (గుంటూరు వైద్య కళాశాల)కు ప్రత్యేక బహుమతి లభించింది.

శ్రీమతి ఎం. శ్యామల వెంకటరత్నం బహుమతి ప్రదానం చేశారు. విజేతలకు రోలింగ్ షీల్డు, ట్రాఫీలతోపాటు వ్యక్తిగత బహుమతులు కూడా ఇచ్చారు. విద్యార్థి సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రభాకర్ వందన సమర్పణ చేశారు.

విమాన దళం పైలెట్లు

'ఆవో'లను నడపడానికి బొంబాయి రాక

బొంబాయి, డిసెంబరు 14:—బొంబాయిలో ఆగివున్న ఆవో హెచ్—748 విమానాలను నేటి నుంచి నడపడానికి భారతీయ విమాన దళానికిచెందిన ఆర్నరు పైలట్లు నిన్న ఇక్కడకు చేరుకున్నారు.

ఇదిలా ఉండగా ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఉద్యోగుల సంఘం ఆదేశాన్ని పురస్కరించుకొని ఆ సంస్థలోని ఉద్యోగులు నిన్న అర్ధరాత్రి నుంచి ఒకరోజు పాటు సానుభూతిసమ్మె జరుపుతారుస్కారు. కొంతమంది ముందుగానే సమ్మె ప్రారంభించారు.

ఇదిలా ఉండగా కేంద్ర పౌర విమానయాన శాఖ ఉప మంత్రి డాక్టర్ సరోజినీ మహిషి నిన్న రాత్రి ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో సమ్మె ప్రయత్నం నివారణను గురించిచర్చలు జరుపుతున్నారు.

దౌర్జన్య చర్యలలో నలుగురి హతం

కలకత్తా పరిసర ప్రాంతాలలో

కలకత్తా, డిసెంబరు 14: — మొన్న నగరంలోను, 24 పరగణాలు, హౌస్లీ జిల్లాలలోను జరిగిన దవుర్జన్య చర్యలలో నల్గురు మరణించారు. అయిదుగురు గాయపడ్డారు.

ఉత్తర కలకత్తాలోను 24 పరగణాలలోని కాదిపూర్ పోలీసు స్టేషన్ ప్రాంతంలోను బాంబులతో దాడి చేస్తున్న వారిపై పోలీసులు 8 రవుండ్లు కాల్పులు జరిపారు.

హుగ్లీలో ఒక పోలీసు కానిస్టేబుల్‌ను కొంత మందిదుండగులు నిన్న ఉదయం పొడిచి చంపారు.

నిన్న మరణించిన వారిలో ముగ్గురు మార్క్సిస్టు అనుయాయులు కూడా ఉన్నారు.

10 లక్షలమంది హిందువులగెంటివేత

పాకిస్తాన్ చర్య

వారణాసి, డిశంబరు 14: తూర్పు పాకిస్తాన్‌నుంచి ఇంతవరకు 10 లక్షలమంది హిందువులు గెంటివేయబడినారని, వారికిపునరావాసం కల్పించడం భారతదేశానికి పెద్దసమస్యగా తయారైందని ఇటీవల పునరావాస కార్యక్రమాల కేంద్రమండలి అధ్యక్షుడు శ్రీ తారాకేశ్వరిపాండే అన్నారు. ఈ సంవత్సరం తూర్పు పాకిస్తాన్‌నుంచి 2 లక్షలమంది హిందువులను గెంటివేసినట్లు ఆయన చెప్పారు. వీరు గాక బర్మానుంచి 180 వేలమంది శరణార్థులు, సింహళంనుంచి 17500 మంది శరణార్థులు భారతదేశానికి తిరిగివచ్చి తలదాచుకుంటున్నారని శ్రీ పాండే అన్నారు.

రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ మహాసభలు

ఈనెల 21, 22 తేదీల్లో విశాఖలో ఏర్పాటు

కర్నూలు, డిసెంబర్ 14: ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కాంగ్రెస్ (కొత్త కాంగ్రెస్) మహాసభలు డిసెంబర్ 21, 22 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతాయి. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతవహిస్తారు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. బి. చవాన్ ప్రారంభోత్సవం జరుపుతారు.

కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి, కేంద్రమంత్రి శ్రీ రఘు నాథరెడ్డి రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు విజయభాస్కరరెడ్డి, కాకాని వెంకటరత్నం, పి. వి. నరసింహారావు ప్రభృతులు ప్రసంగిస్తారని కన్వీనర్ శ్రీ పి. వెంకటరావు ప్రకటించారు. (స్వ. వి.)

—:o:—

భవనం కూలి స్త్రీ మృతి

మచిలీపట్టణం, డిసెంబరు 14:—ఇక్కడకు సమీపంలో మాకలాపురం వద్ద నిర్మాణంలో ఉన్న భవనం నిన్న కూలి ఒక స్త్రీ మరణించింది. ముగ్గురు గాయపడ్డారు.

గత ఎన్నికల్లో పోటీచేసినచోట్ల తిరిగి అభ్యర్థులను నిలబెట్టాలి

గుజరాత్ స్వతంత్రపార్టీ పట్టుదల

బరోడా, డిసెంబరు 14: స్వతంత్ర, తదితర పార్టీలతో ఎన్నికల పొత్తు కుదుర్చుకొనేందుకు సంస్థా కాంగ్రెసు నిర్ణయించినప్పటికి, గత సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసిన స్థానాలన్నింటిలో తిరిగి అభ్యర్థులను నిలబెట్టాలని గుజరాత్ స్వతంత్ర పార్టీ పట్టుబట్టగలదని తెలుస్తున్నది.

నిన్న జరిగిన మధ్యగుజరాత్, దక్షిణ గుజరాత్ స్వతంత్ర పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పై నిర్ణయాన్ని గైకొన్నారు.

గత సార్వత్రిక ఎన్నికలలో పార్టీ టికెట్టు పై ఎన్నికై యున్నపుడు సంస్థా కాంగ్రెసులో చేరిన 26 మంది శాసనసభ్యుల స్థానాలలో కూడ పార్టీ అభ్యర్థులను నిలబెట్టాలని రాష్ట్ర పార్టీ పట్టుబట్టగలదని గుజరాత్ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడుశ్రీ పాటీ. ఎం. పటేల్ నిన్న తెలియజేశారు.

మహాత్తర కూటమికి

బి. కె. డి. వ్యతిరేకత

కాన్పూర్, డిసెంబరు 14: మహాత్తర కూటమి ప్రతిపాదనను భారతీయ క్రాంతిదళ్ వ్యతిరేకిస్తున్నదని ఉత్తరప్రదేశ్‌లోని బి. కె. డి. మంత్రి శ్రీ మనోహర్‌లాల్ నిన్నఇక్కడ ప్రకటించారు. వచ్చే ఎన్నికలలో తమ పార్టీ తమ ఎన్నికల్పణాళిక ప్రకారమే ఎన్నికలలో పోటీ చేస్తుందని ఆయన కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూన్నప్పుడు చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో అవినీతిని నిర్మూలించి స్వచ్ఛమైన పరిపాలనను తమ పార్టీ మంత్రులు నెలకొల్ప లేక పోతే పదవులకు రాజీనామా చేయగలరని ఆయన ప్రకటించారు.

'పార్టీలో వుండి ఏకవడం అసాధ్యం'

లక్నో తీర్మానం దృష్ట్యా సంస్థా కాంగ్రెస్ నాయకుడు మనుభాయ్ షా ప్రకటన

భావనగర్, డిసెంబర్ 14: జనసంఘం, స్వతంత్రపార్టీ వంటి పార్టీలతో పొత్తు కుదుర్చుకోవాలంటూ ఎ. ఐ. సి. సి. చేసిన తీర్మానం దరిమిలా పార్టీలో వుండిపోవడం అసాధ్యమయిన విషయమని పార్లమెంటు సభ్యులు, సంస్థా కాంగ్రెస్ నాయకులు శ్రీ మనూభాయ్‌షా నిన్న ఇక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ షా ప్రసంగిస్తూ, సంస్థా కాంగ్రెస్ నాయకత్వం నీతిమాలిన విధానాలను అనుసరిస్తున్నదని ఆరోపించారు.

లక్నో ఎ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానాలు లక్ష్యం భారత్‌ను, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కాదని ఇందిరాగాంధిని తొలగించడం అనే ఏక సూత్ర కార్యక్రమమేనని ఆయన అన్నారు.

గాంధినగర్ సమావేశంలో ఆమోదించిన దళసూత్ర కార్యక్రమానికి ఇది విరుద్ధమని అంతే కాకుండా ప్రజాస్వామ్యం, సోషలిజం లౌకికవాదాల మనుగడకు సూత్రాలకు కూడా విరుద్ధమని ఆయన చెప్పారు. ఏకసూత్ర కార్యక్రమం అనేది నిరాశ నిస్పృహలు, వ్యక్తిగత ప్రయోజనాలు, భయం మొదలైన వాటివల్ల రూపొందినదని పేదల ఉద్ధరణకు పని చేసిన వారు దీనిలో భాగస్వాములు కాజాలరని ఆయన అన్నారు.

పార్టీకి 50మంది రాజీనామా

భావనగర్ జిల్లాలోని సంస్థా కాంగ్రెస్ క్రయాశీల సభ్యులు 230 మందిలో 50 మంది పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. లక్నో ఎ. ఐ. సి. సి. తీర్మానానికి నిరసనగా వీరు ఈ చర్య తీసుకున్నారు.

గుజరాత్ మాజీమంత్రుల చర్యకు నల్గురు యు. పి. శాసనసభ్యుల హర్షం

లక్నో, డిసెంబర్ 14: సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆమోదించబడిన రాజకీయ తీర్మానానికి నిరసనగా తమ దవులకు రాజీనామా చేసిన ఝురువురు గుజరాత్ మంత్రులను ఉత్తర ప్రదేశ్‌లోని నలుగురు సంస్థా కాంగ్రెసు శాసనసభ్యులు నిన్న బహిరంగంగా సమర్థించారు.

వీరిలో ముగ్గురు శ్రీయుతులు ముంతాజ్ మహమ్మద్, నుబేదార్‌సింగ్, శ్రీమతి సీయాదులారీలు రాజీనామా చేసిన గుజరాత్‌మంత్రులకు నిన్న టెలిగ్రాం ద్వారా తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

పార్టీలో తలయెత్తిన సిద్ధాంత విద్రోహ కూటమికి వ్యతిరేకంగా వీరు గైకొన్న చర్య పట్ల తాము హర్షం వెలిబుచ్చుతున్నట్లు వీరు తెలియజేశారు.

—:o:—

బెంగాల్ భూసంస్కరణల బిల్లు

ఎం. పి. ల సలహాసంఘం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్14: పశ్చిమబెంగాల్ భూసంస్కరణల బిల్లును ఆ రాష్ట్రానికి సంబంధించిన పార్లమెంటు సభ్యుల సలహా సంఘం నిన్న ఆమోదించింది. అయితే నీటి పారుదల సౌకర్యంగల భూమి, నీటి పారుదల సౌకర్యాలు లేని భూమి అనే వర్గీకరణ ప్రాతిపదిక పై గరిష్ఠ పరిమితిని విధించాలన్న సవరణకు లోబడి ఈ ఆమోదం జరిగింది.

మహాజన సంఘం నివేదికను పార్లమెంటుకు నివేదన సమస్య

కేంద్రం తుది నిర్ణయం గైకొనలేదు

న్యూఢిల్లీ, డిసెంబరు 14:— మహారాష్ట్రతో మైసూర్‌కు గల సరిహద్దు వివాదంలో యిప్పుడు కేంద్రం మైసూరు వాదనను యిది వరకటికంటే బాగుగా అర్థం చేసుకుంటున్నదని తమ రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యుల సమావేశంలో మైసూరు ఆర్థిక మంత్రి శ్రీ హెగ్డె నిన్న తెలియ జేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ హెగ్డె నిన్న దేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ పంత్‌తో ఒక గంటసేపు, కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు, రక్షణ మంత్రిఅయిన శ్రీ జగ్జీవన్‌రాంతో సుమారు 45 నిముషాలసేపు చర్చలు జరిపారు. ఆయన నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుంటారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశాలుముగిసేలోగా మహాజన్ సంఘం నివేదికను పార్లమెంటరీ సంఘం పరిశీలనకు సమర్పించాలని తుది నిర్ణయం గైకొన్న కేంద్ర మంత్రులబృందం లోనూ ఏకరూప సూచన ప్రాయంగా చెప్పలేదని శ్రీ హెగ్డె అన్నారట.

శ్రీహెగ్డె మొన్న ఇద్దరు మైసూరు కేంద్ర మంత్రులు. శ్రీ వి. కె. ఆర్. వి. రావుతోనూ, శ్రీ కె. హనుమంతయ్యతోనూ చర్చలు జరిపారు.

పార్లమెంటరీ సంఘానికి మహాజన్ సంఘం నివేదికను సమర్పించటం పట్ల మైసూరు విముఖత్వం గురించి శ్రీ హెగ్డె నిన్న శ్రీ రావ్‌కు వివరించినట్లు ఆయనకు సన్నిహితులైనవారి వలన తెలుస్తున్నది.

మహాజన్‌సంఘం నివేదికను అమలు జరిపే బిల్లును పార్లమెంటులో సమర్పించటం పట్ల మైసూరుకు అభ్యంతరం లేదని కూడా రక్షణ మంత్రికి శ్రీ హెగ్డె తెలియజేసినట్లు కూడా తెలుస్తున్నది.

పార్లమెంటులో బిల్లు సమర్పించటం వేరు, మహాజన్ సంఘం నివేదికను పార్లమెంటుకు సమర్పించటం వేరు అని శ్రీ హెగ్డె సన్నిహిత వర్గాల వారు చెప్పారు.

పార్లమెంటుకు నివేదిక సమర్పిస్తే ఈ సమస్యపై తిరుగ దోడ లేనికి మహారాష్ట్రకు అవకాశం యిచ్చినట్లు కాగలదని వీరు చెబుతున్నారు.

పార్లమెంటుకు మహాజన్‌సంఘం నివేదికను సమర్పించటం విషయంలో ఒకే విధమైన విధానాన్ని అనుసరించాలని నిన్న మైసూరు ఎం. పీలు నిర్ణయించారు. నిన్న వీరు తిరిగి సమావేశం జరుపుతున్నారు. కేంద్రం గైకొన్న తుది నిర్ణయం తరువాత వీరు తమ వైఖరిని ఖరారు చేసుకుంటారు.

ప్రధానికి మైసూరు ముఖ్యమంత్రి లేఖ

మహాజన్‌సంఘం నివేదికను పార్లమెంటుకు సమర్పించటం పట్ల మైసూరు ప్రజలలో పెరిగిపోతున్న తీవ్రమైన అసంతృప్తిని గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్న ప్రధానికి ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

పరిస్థితిని విషమింప చేసే తొందరపాటు చర్యను తీసుకొన వలదని కూడా శ్రీ పాటిల్ ప్రధానికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

మహాత్తర కూటమి ప్రభుత్వం ఏర్పడితే...

కామరాజ్ ప్రధాని కాగలరని మరిస్వామి ఊహాగానం

సేలం, డిసెంబరు 14: వచ్చే సార్వత్రిక ఎన్నికల తరువాత కేంద్రంలో ప్రజాస్వామ్య పక్షాల ప్రభుత్వం ఏర్పాటు కాగలదనీ, అటువంటి ప్రభుత్వానికి నాయకత్వం వహించటానికి అన్ని పార్టీలకు అంగీకారం కాగల వ్యక్తి శ్రీ కామరాజేనని తమిళనాడు స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎం. పి. అయిన శ్రీ ఎస్. ఎస్. మరిస్వామి నిన్న జోస్యం చెప్పారు.

అరవ తమిళనాడు స్వతంత్ర పార్టీ మహాసభలో నిన్న శ్రీ మరిస్వామి ప్రసంగిస్తూ పై ప్రకటన చేయగానే సభ్యులు పెద్ద పెట్టున హర్

కమ్యూనిస్టు రాజ్యాలనుంచి సహాయం ఆశించబోము

—ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటన

సంజ, నవ్మి జర్మని, డిసెంబరు 14: భారత్ తన ఆర్థిక పురోగతికి కమ్యూనిస్టు దేశాలనుంచి ఏ సాయాన్ని ఆశించబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

ఒక వర్తమ జర్మనీ టెలివిజన్ కార్యక్రమానికి నిన్న ఢిల్లీలో ఇంటర్వ్యూ యిచ్చిన సందర్భంలో మాట్లాడుతూ తాను పోటీజాన్ని బలపరుస్తానని, భారత్ కోరుతున్న సమ సమాజ స్థాపనకు సమ్మిళితమైనదిగా పోటీజం ఇండాలని తాను భావిస్తున్నానని శ్రీమతి గాంధి అన్నారు.

భారత్‌లో 14 పెద్ద బ్యాంకులను జాతీయం చేయడం, రాజభరణాలను, ప్రత్యేక సౌకర్యాలను రద్దు చేయడం వంటి సర్వతోముఖ సక్రమ మార్గంలో తీసుకున్నట్టివని ఆమె చెప్పారు.

భారత్, పాకిస్తాన్ సంబంధాల గురించి అడిగిన ప్రశ్నకు ప్రధానమంత్రి సమాధానమిస్తూ ఉభయ దేశాల పెద్ద గల సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి ద్వితీయశ్రేణి సంబంధించిన సమస్యలను మొదట పరిష్కరించుకోవాలని చెప్పారు.

ఇరుగుపొరుగునగల రెండు దేశాల మధ్య చిరకాలం శత్రుత్వం ఉండటం మంచిదికాదని, తాను భావిస్తున్నానన్నారు.

భారత్‌లో బి.బి.సి. కార్యాలయం

పునఃపరిశీలనకు ప్రభుత్వ సుముఖత

న్యూఢిల్లీ, డిశంబరు 14 : బి.బి.సి. తన కార్యాలయాన్ని భారతదేశంలో పునః ప్రారంభించే విషయంలో పునఃపరిశీలన చేయడం జరుగుతుందని బ్రిటిష్ అధికారులకు భారత ప్రభుత్వం తెలియజేసింది.

లోక్‌సభలో శ్రీ ఎం. ఎల్. మీనా, శ్రీ పి. ఎస్. రూపా ప్రభృతులు అడిగిన అనేక ప్రశ్నలకు విదేశీ వ్యవహారాల శాఖ ఉప మంత్రి శ్రీ మహేంద్రపాల్‌సింగ్ జవాబిస్తూ, ఈ విషయమై భారత ప్రభుత్వానికి బ్రిటిష్ ప్రభుత్వం వ్రాసిందని, అయితే బ్రిటిష్ ప్రభుత్వం గాని, బి.బి.సి. గాని నిర్దిష్టమైన ప్రతిపాదన ఏదీ చేయలేదని చెప్పారు.

శ్రీ వాజపాయి ప్రశ్నకు ఉపమంత్రి సమాధానమిస్తూ, వచ్చే నెలలో బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ భారత పర్యటన విశేషాలను సేకరించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా బి.బి.సి. కోరినట్లు ధృవపరిచారు.

రాజధానిలో పట్టు చీరెల దొంగతనం

బొంబాయికి చెందిన నలుగురు మహిళల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు14: బొంబాయి నుంచి వచ్చిన లారీ తెగకు చెందిన నలుగురు స్త్రీలను నగర పోలీసులు అరెస్టు చేశారు. వేలు రూపాయల విలువ గల బెనారస్, బెంగుళూరు పట్టు చీరెలను వారినుండి స్వాధీనపరుచుకున్నారని పోలీసుకమిషనర్ విడుదల చేసిన వారానికి సంబంధించిన సమాచారం పత్రికి తెలుపుతున్నది.

జంటనగరాలలో దుకాణాలనుండి వారు ఒక పద్ధతిగా చీరెల దొంగతనంసాగిస్తున్నారు. వత్తిడిగాను బాగా నరకు ఉన్న పెద్ద దుకాణానికి విడతారు. పెద్ద బరీదుగల చీరెలలో ఎన్నిక ప్రారంభిస్తారు. అనేక గీరెలను ఎన్నికకోసం ముందు ఉంచవలసిందిగా కోరుతారు. ఎన్నిక చేస్తూ చేస్తూ రెండు మూడు చీరెలను వారు దాచివేస్తారు. షాపులో వని చేసే వారి దృష్టిని ఆ సందర్భంలో వేరొక అంశం పై మరలిస్తారు. వారు తమ పని పూర్తి చేసుకుని నెమ్మదిగా బయటకు వచ్చేస్తారు. సికింద్రాబాద్, చార్మినార్ ప్రాంతాలలో ఎలా చోట్ల వారు ఆ విధంగా చీరెలు అపహరించారు. ఇలాంటి వారి విషయంలో జాగ్రత్తగా ఉండవలసిందిగా దుకాణ యజమానులను హెచ్చరిస్తూన్నారు.

ఘోరమైన రోడ్డు ప్రమాదం

కొద్ది రోజుల క్రితం స్కూటరు పై వెడుతున్న యిద్దరు ప్రమాదానికి గురయినారు. ఎదురుగా వస్తున్న లారీ దీపాల వెలుతురులో వారు రోడ్డులో ఒక రాతిని డీకొన్నారు వెనుక కూర్చున్న ఒకరు రోడ్డు పై పడ్డారు అతనికి తల పై బలమైన గాయాలు తగిలాయి. ఆసుపత్రికి తీసుకు వెడుతుండగా మరణించారు. స్కూటరు పై ప్రయాణం చేసే వారు శిరస్త్రాణములు ధరించి ఉంటే ప్రమాదం సంభవించివుండేది కాదు. అలాగే వెనుక కూర్చునే వారు కూడా ధరించడం మంచిది. సాధారణంగా స్కూటరు మోటారు సైకిలు ప్రమాదాలలో వెనుక కూర్చున్న వారు దెబ్బలు తినడం జరుగుతుంది.

నాయకుల స్మారక చిహ్నాల స్థాపన

ప్రభుత్వ వైఖరిపై ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 14 : ప్రజా సేవకు జీవితాన్ని అంకితంచేసిన స్వర్గీయ నాయకుల సంస్మరణార్థం వారి స్మారక చిహ్నాలు నెలకొల్పడంవంటి ప్రతిపాదనలతో ప్రజాసంస్థగాని, స్థానిక సంస్థలుగాని ముందుకువస్తేలు సహాయం చేయడం ప్రభుత్వ విధానమనీ, దేశోద్ధారక శ్రీకాశీనాథుని నాగేశ్వరరావుపంతులు గారి విషయంలో ఇలాగే ప్రభుత్వం సహాయం చేస్తున్నదనీ, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల కాలంలో చెప్పారు.

స్వర్గీయ నెల్లూరు వెంకట్రావునాయుడు విగ్రహాన్ని నెల్లూరు జిల్లా వెంకటగిరిలో స్థాపించడానికి ప్రభుత్వం యోచించడంలేదని, అయితే ఇందు గురించి స్థానికులు కొంతనిధిని సేకరిస్తే ప్రభుత్వం కొంత సహాయం చేస్తుందనీ, జన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. మహానంద అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు.

—:o:—

చిన్నతరహా అటవీ ఉత్పత్తుల బిల్లు

శాసనమండలి ఆమోదం

హైదరాబాదు, డిసెంబరు 14 : ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా అటవీ ఉత్పత్తుల (వాణిజ్యం క్రమబద్ధీకరణ) బిల్లును రాష్ట్ర శాసన మండలి నేడు ఆమోదించింది.

అటవీ శాఖామంత్రి శ్రీ పాగి సూర్యనారాయణరాజు బిల్లును ప్రతిపాదించారు.

బిల్లుపై జరిగిన చర్చలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ రాజగోపాల నాయుడు పాల్గొంటూ, ఈ బిల్లువల్ల బీడీ ఆకు ఉత్పత్తిదారులకు ఎలాంటి లాభమూ కలుగ బోదన్నారు.

జనసంఘం సభ్యుడు శ్రీ జి. యజ్ఞనారాయణ మాట్లాడుతూ, బిల్లువల్ల అటవీ శాఖ, పోలీసు శాఖ అధికారులలో అవినీతి పెరిగే అవకాశం ఉన్నదన్నారు.

బీడీ ఉత్పత్తిదారులకు దీనివల్ల ఎలాంటి ప్రయోజనం ఇండదన్నారు.

మంత్రి మాట్లాడుతూ, బిల్లును ప్రవేశపెట్టబోయే ముందు దీనిలోని అంశాల గురించి అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి ఆయన సలహాను పొందడం జరిగిందనీ, బీడీ ఆకు ఉత్పత్తిదారులకు దీనివల్ల ఎలాంటి దెబ్బ తగలదని చెప్పారు.

శ్రీ కె. రోశయ్య (స్వ) శ్రీ ఎస్. రామకృష్ణయ్య (ఇం) కూడా చర్చలో పాల్గొన్నారు.

రాష్ట్రంలోని తెంప సంస్థలో స్థానికుల ఉద్యోగాల సమస్య

పరిస్థితి శోచనీయంగా వున్నదని శాసనసభలో ముఖ్యమంత్రి వివర్ణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 14 ; ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగంలో మెరుగైనదిగా కేంద్ర సంస్థలలో స్థానికులకు ఎక్కువగా ఉద్యోగావకాశాలు లభించవలసిందని, నేడు కేంద్ర ప్రభుత్వానికి రకు చెబుతున్నప్పటికీ, స్థానికులకు ఎక్కువ అవకాశాలు లభించనిస్థితి కొనసాగడం అత్యంత శోచనీయమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభలో వివరించారు.

మేము ఎంతో బాధ్యతతోనే ఈ విషయాన్ని సభలో చెబుతున్నాము అని ఆయన అన్నారు. విశాఖపట్నంలోని భారత్ పెట్రోలియం కర్మాగారంలో ఉద్యోగుల విషయమై వచ్చిన సాధారణ తీర్మానంపై జవాబిస్తూ ఆయన ఈ విధంగా పేర్కొన్నారు. శ్రీయుతులు కోన ప్రభాకరరావు (ప్రతిపక్ష కాంగ్రెసు), గొతులవున్న (స్వ), బి. నరసింహారెడ్డి (అ.క) ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

రాష్ట్రంలోని కేంద్ర సంస్థల్లో ఇతర రాష్ట్రాల వారు అధిక సంఖ్యలో ఉద్యోగం చేయడం చూస్తే, యిందులో ఏదో గోల్‌మాల్ ఉన్నదనిపిస్తున్నదని, యితర రాష్ట్రాల వారు ఇక్కడకు వచ్చి, ఉపాధి కల్పనా కార్యాలయాలలో తమ పేర్లు నమోదు చేసుకుని, ఆ విధంగా వారు స్థానికులనే అభిప్రాయం సృష్టించి, ఈ ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారనే అనుమానం తమకు కలుగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి సమస్యలు అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొన గలదని ఆయన సభ్యులకు హామీ యిచ్చారు.

కేంద్ర ప్రభుత్వ విధానం ప్రకారం అయిదు వందల రూపాయలలోపు వేతనాలు గల ఉద్యోగాలలో ఎక్కువ ఉద్యోగాలు స్థానికులకు యివ్వవలసి ఉన్నదని, ఆ పరిమితికి పైనవుండే ఉద్యోగాల విషయంలో అఖిల భారత స్థాయిలో ఎన్నిక జరుగుతున్నదని, దాని దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర కాడర్ నుంచి ఒక్కరూ లేరనీ, ఈ పరిస్థితిని గురించి సదాశివ, కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖా మంత్రితో చాలాసార్లు లేఖలు వ్రాయటం, స్వయంగా చర్చలు జరపడం జరిగిందని ఆయన అన్నారు.

కొన్ని యూరిత సంస్థల్లో ఈ సమస్య అంత గా లేదనీ, విశాఖపట్నంలోని పెట్రోల కర్మాగారంలో యీ వ్యత్యాసం చాలా ఉన్నదనీ, ఆయన చెప్పారు. విచిత్రం ఏమిటంటే, ఆ కర్మాగారం అధికారి యిచ్చిన అంకెల చూస్తే మాత్రం అంధ్రులకు ఏమీ అన్యాయం జరగలేదని అభిప్రాయం కలుగుతుందనీ, ఈ విషయం గురించి ఆ కర్మాగారం అధికారితో కేంద్ర మంత్రి శ్రీ భగత్ సమక్షంలో చర్చిద్దామనీ, యిటీవల శ్రీ భగత్ యిక్కడకు వచ్చినప్పుడు అడుగుంటే, విశాఖపట్నం వెళ్లడం కుదర లేదనీ, త్వరలో ఆ పని చేయగలనని ముఖ్యమంత్రి వివరించారు.

విశాఖపట్నంలో నెలకొల్పబోయే ఉక్కు కర్మాగారంలో నిబ్బంది వ్యవహారాల అధికారి ఆంధ్రుడే ఉండేట్లుగా చూడగలమని ఆయన హామీ ఇచ్చారు.

భారీ పాత్రల కర్మాగారం గురించి వివరిస్తూ, అందులో అయిదు వందల రూపాయలలోపు వేతనాలు ఉన్నవారిలో 60:2 శాతం స్థానికులు, 69 మంది యితరులు, ఆపై జీతాలవారు మొత్తం 93 మందిలో 55 గురు ఆంధ్రులు ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆహార ధాన్యాల రవాణా పై నిర్బంధాలు

నిజామాబాద్‌లో ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 14 : నిజామాబాద్ జిల్లానుంచి ఆహార ధాన్యాల రవాణాపై ప్రభుత్వం విధించిన ప్రతిబంధకాలకు వ్యతిరేకంగా జనసంఘం జరుపుతున్న ఆందోళన విషయమై హుస్లీలో జరుగనున్న అఖిల భారతీయ జనసంఘ వార్షిక సమావేశం పరిశీలిస్తుందని రాష్ట్ర పార్టీ సంయుక్త సంఘ కార్యదర్శి శ్రీ దేశముఖ్ విజ్ఞ ఇక్కడ అన్నారు.

నిజామాబాద్‌లో వ్యాపారస్థులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అవగాహన చేసుకొని, ఒక సమరసమైన నివేదికను సమర్పించడానికి ఆంధ్రప్రదేశ్ జనసంఘం శాసన సభ్యుడు శ్రీ సి. జంగారెడ్డిని ఆ జిల్లాలో పర్యటించవలసిందిగా శ్రీ దేశముఖ్ కోరారు.

గత మాసాంతంలో శ్రీ వాజపాయిని నిజామాబాద్ జిల్లాలో పర్యటించినప్పుడు, ఆహార ధాన్యాల రవాణాలపై వున్న ఈ ప్రతిబంధకాలను తొలగించేందుకు ఏదైనా చర్య తీసుకోవలసిందిగా నగర ప్రముఖులు ఆయనను కోరారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ వాజపాయ్, ఈ విషయమై ఆందోళన ప్రారంభించవలసిందిగా పార్టీకి సూచించడం కాక తాను కూడా సాయంగా పాల్గొనగలనని ప్రకటించారు.

ఎన్నికలు జరిపే సమస్య ఈ సమావేశంలో ప్రస్తావనకు రాలేదని అధికార పూర్వకంగా తెలియచేస్తున్నారు.

వివిధ తరగతులకు చెందిన ప్రభుత్వోద్యోగుల ప్రయాణ భత్యాలను పెంచాలన్న విషయమై మంత్రివర్గ నిర్ణయం తీసుకున్నది. ఈ ప్రమాణ భత్యాలను దాదాపు 50 శాతానికి పెంచారు.

గుణదల ఆసుపత్రి

ప్రభుత్వ వైఖరి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 14 — నాల్గవ ప్రణాళిక కేటాయింపులు భారీగా అయినప్పుడు గుణదుల (విజయవాడ) 500 పడకల ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మించే విషయం పరిశీలించడం జరుగుతుందని వైద్య శాఖామంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు (వ.కాం) కు తెలియజేశారు.

ఇందుకోసం ప్రభుత్వం కొన్ని 90 ఎకరాల ప్రాంతంలో ఎకరాలు అప్పుడే అమ్మివేయడం జరిగిందనీ, డబ్బులేకపోతే మిగతా 62 ఎకరాలను కూడా అమ్మి, ఆ డబ్బులో ఇప్పుడు విజయవాడలోవున్న ప్రభుత్వ ఆసుపత్రి సంబంధించి మరొక ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మాణం చేయవచ్చుకదా అని డాక్టర్ చలపతిరావు సూచించారు. ఈ విషయం పరిశీలిస్తామని మంత్రి జవాబు ఇచ్చారు.

—:o:—

వరంగలు జిల్లాలో తిరుపు

రిమినిషన్‌పరు అసెంబ్లీలో శ్రీ సూరకల అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 14: రాష్ట్రంలో నెలవు పరిస్థితులను గురించి 1 [illegible] నేడు శాసన సభలో రెండు గంటలసేపు చర్చ జరుగుతుంది.

వరంగల్లు జిల్లాలో కరువు పరిస్థితులను గురించి ప్రతిపక్ష నాయకుడు శ్రీ సూరకల రామచంద్రారెడ్డి ఒక వాయిదా తీర్మానాన్నిశాసన సభలో నేడు ప్రతిపాదించవలసివచ్చినప్పుడు, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ విషయం తెలియచేశారు.

అధికి వర్షాలవలన రాలిపంట, కరిపంటలు పరంగల్లు జిల్లాలో పూర్తిగా దెబ్బతిన్నవని, నష్టపరిహారానికు ప్రభుత్వం రిమిషన్ ఇవ్వాలని శ్రీ రామచంద్రారెడ్డి సూచించారు.

రైతులకు ప్యాస్ పుస్తకాలు

వచ్చే ఎప్రిల్ - మేలో సప్లయి

హైదరాబాద్, డిశంబరు 14 : రైతులు ప్యాస్ పుస్తకాలు వచ్చేఏప్రిల్—మే ప్రాంతం జారీ చేయడం జరుగుతుందని రెవెన్యూ మంత్రి శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి నేడు శాసన సభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాలసమయంలో ఖమ్మంతాలు పల్లెపల్లి, చింతగుంటగ్రామాల రైతులను ఎట్టాటి భూమిశిస్తు వసూలుచేసి, సామదుర్వినియోగంచేసినట్లు శ్రీ రజాబ్‌అలీ (అ.క.) వేసిన ఒక ప్రశ్నకు వచ్చిన ఉప ప్రశ్నలకు జవాబిస్తూ రెవెన్యూ మంత్రి పై విషయం చెప్పారు.

శ్రీ కె. అంజనరెడ్డి (కొ. కాం) ప్యాస్ పుస్తకాలు జారీ చేస్తే భూమి శిస్తు ఈ విధంగా దుర్వినియోగం కావడం అదుపులోకి వస్తుందని సూచించినప్పుడు ఏప్రిల్—మే ప్రాంతంలో అవి జారీ అవుతాయన్నారు.

8వ కాలం తిరునాయి

మండల్ 2.50 స్వరమండల్.

ఉ. 7.00 యువభారతి 9.00 [illegible] 10.30 జనగణమన.

[illegible]

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 [illegible] 6.45 సూక్తిముక్తావళి 6.5[illegible] పాలం పనులు 7.15 హైదరాబాద్‌వలె 8.30 హైదరాబాద్ వలె.

మ. 11.45 ఉన్నతపాఠశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.0[illegible] మహిళాసమాజం 1.40 పసిడి పంటలు 2.01 సారంగ.

సా. 5.30 చల్లపల్లి సీతాదేవి 6.55 స్థానిక ప్రకటనలు 6.15 లలిత సంగీతం 6.30 జానపద గేయాలు 6.45 వెలుగు బాట 7.45 యువభారతి 9.15 ఇటీవల మచ్చిన చబ్బాలు 10.00 చల్లపల్లి సీతాదేవి 10.35 జనగణమన.

[illegible]

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 [illegible]వరం 9.15 గీత మంజరి 9.30 సంగీతోద్యానం 10.30 మధురగీతం.

మ. 12.00 వయోలిన్ 12.30 ఇ. రామచంద్రచెట్టియార్ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా. 5.30 కార్మికుల కార్యక్రమము 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.00 [illegible] 8.30 కొత్తగా [illegible] 8.45 వాద్య సంగీతం 8.55 ఈ మాసపు పాట 9.15 వయోలిన్ 9.45 [illegible] 10.00 చిత్రగానం 11.00 జనగణమన.

ఆకాశవాణి

బుధవారం, డిశంబర్ 16

హైదరాబాద్ -ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి గీతి 7.15 వయోలిన్ 7.50 స్తుతిమాల 8.30 పాకాల సావిత్రీదేవి.

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం 1.40 చిత్రసీమ.

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 సాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 నేను—నా భవిష్యత్తు 7.30 పాలం సావిత్రీదేవి 8.00 పద్మాన ప్రగతి సీమ 8.15 జానపద గేయాలు 8.30 వార్తావళి 9.15 నడుస్తున్న చరిత్ర 9.45 చిత్రతీమ 10.00 అహోబిలం 10.35 జనగణమన.

హైదరాబాద్ -బి

(217.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగమ సంగీత్ 9.00 ఖయాల్.

మ. 2.00 చిత్రతద్వారా 2.20 స్వర (మిగతా 5 వ కాలంలో)

నియమానుసారం ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టుతో పళ్లు తోముకుంటే, ఇగుళ్ల బాధలను దంతక్షయాన్నీ అరికట్టుతుంది.

ఇగుళ్ల బాధలను, దంతక్షయాన్ని అరికట్టటంలో, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టు వల్ల కలిగిన ఆశ్చర్యకరమైన ఫలితాలను పిన్నలు, పెద్దలు, ఒకే రీతిగా ప్రశంసిస్తూ, అయాచితంగా ప్రశంసా పత్రాలను పంపారు. జెఫ్రీ మానర్స్ అండ్ కో. లి. వారి ఏ కార్యాలయంలోనైనా ఈ ప్రశంసా పత్రాలను చూడవచ్చును.

"ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ప్రతి రోజూ దానిని వాడమని పిల్లలకు సిఫారసు చేస్తున్నాను. నా మనఃపూర్వక కృతజ్ఞతలు....దానిని వాడిన పలితంగా, నా 78వ యేట కూడా, నా పళ్లు తీర్చి దిద్ది పట్టుగా, తళతళలాడుతూ, ఆరోగ్యవంతమైన ఇగుళ్లలో గట్టిగా పిలబడి ఉన్నాయి...."

—శ్రీమతి మూషల్ బోస్, కలకత్తా

"మీ ప్రసిద్ధ స్వీకారమైన టూత్‌పేస్టును, రాలా చిన్న తనం నుండి, వైద్యునికి, నా మనఃపూర్వక కృతజ్ఞతలు....దానిని వాడిన పలితంగా, నా 76వ యేట కూడా, నా పళ్లు తీర్చి దిద్ది పట్టుగా, తళతళలాడుతూ, ఆరోగ్యవంతమైన ఇగుళ్లలో గట్టిగా పిలబడి ఉన్నాయి...."

—ఎస్. ఎస్. రథర్, కోయంబత్తూరు

సక్రమ దంత సంరక్షణ కోసం, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హెన్స్ డబుల్-మింట్ టూత్‌బ్రష్‌ను రాత్రి, ప్రొద్దుట ఉపయోగించండి....నియమానుసారంగా మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి!

ఉచితం! "దంతములు ఇగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అను వివరణాత్మకమైన చిన్న రంగులు పుస్తకము ఈ పుస్తకము 10 భాషలలో* లభిస్తుంది. దాని కొరకు, పోస్టు అట్టలపై 20 పైసల తపాలా బిళ్లలను, మానర్స్ బెండర్ అడ్వర్టయిజర్ బ్యూరో, పోస్టు బాక్స్ నం. 10031, బొంబాయి-15 పంపండి.

పేరు _____ వయస్సు _____

చిరునామా _____

*ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతి, ఉర్దు, బెంగాలీ, తమిళం, తెలుగు, మళయాళం, కన్నడ భాషలలో ఏది కావాలో సూచిస్తూ, దాని క్రింద గీత గీయండి. Z—

ఫోర్‌హెన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

90F-182 TEL

మధ్యంతర ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి

వాయకుడు ద్వారా కాకుండా వార్తా పత్రికల ద్వారా సభవారికి తెలియ జెయడం పార్లమెంటు ఆశయానికి విరుద్ధంగా వున్నదని శ్రీ హిరేన్‌ముఖర్జీ అనేవరికి సభ్యులు పెద్దగా హర్షధ్వానాలు చేశారు. రాబువాలుగా ఇట్లాంటి ప్రచారం సాగుతుండటం గర్హనీయం టీకీ ప్రభుత్వ ప్రేరేపణ ఉన్నదనడం స్పష్టమని శ్రీ ముఖర్జీ అన్నారు.

సభలో ప్రధానమంత్రి హాజరుగా లేనందుకు కూడా సభ్యులు విమర్శించారు.

మంత్రుల మొదటి వరుస స్థానాలు అన్నీ ఖాళీగా ఉండి ఒక్క జస్టిస్ వన్‌రావ్ మాత్రం చిరునవ్వు నవ్వుతూ కూర్చున్నారు. రెండవ వరుసలో కూర్చున్న రఘురామయ్య ఎన్నికలు జరపాలని నిర్ణయం జరిగిందన్న వార్త నిజం కాదని ప్రకటన చేశారు.

పార్లమెంటు రద్దు చేయాలన్న నిర్ణయం సభా తీర్మానం ద్వారా జరిగాలేగాని ప్రభుత్వ నిర్ణయం ద్వారా జరుగరాదని మధులిమాయే సూచించారు.

ఇటువంటి వార్తలు నిర్నిబంధంగా సభ చేయడానికి ఆటంకం గాబట్టి ఇది సభాహక్కులకు భంగకరమైన విషయమని శ్రీమతి సుచేతాకృపలానీ (సం. కాం.) సభ గౌరవ మధ్య అనగా సభాపతి నవ్వుతూ, ఆలాంటి సభా హక్కుల సంగతి తేరదని నా అభిలాష. మనం అందరూ ఎల్లకాలం ఇక్కడ ఉండాం అంటూ నవ్వుతూ అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (ఇండి) మాట్లాడుతూ, పార్లమెంటు రద్దు అంటూ జరగనవసి వస్తే, విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీకి ప్రధాని శంకుస్థాపన చేయకపోయిన అది జరగరాదని అన్నప్పుడు సభ్యులు గొల్లనవ్వారు.

నాథ్‌పాయ్ (సి. ఎస్. పి.) రాజ్యాంగంలోని అధికరణాలను ఉదహరిస్తూ, పార్లమెంటు అధికార కాలం ముగియడానికి ముందుగా దానిని రద్దుచేయవలసిందిగా రాష్ట్రపతికి సలహా యిచ్చే అధికారం స్పష్టమైన మెజారిటీగల ప్రభుత్వానికి మాత్రమే కలదని, వాదించారు. ఇప్పుడు పార్లమెంటులో పార్టీకి స్పష్టమైన మెజారిటీలేదని ఆయన అన్నారు. ఈ పరిస్థితులన్నీ నిర్ణయాన్ని పార్లమెంట్‌కే వదలివేయాలని ఆయన సూచించారు.

శ్రీ నాథ్‌పాయ్ వాదాన్ని డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ సమర్థిస్తూ, రాష్ట్రపతికి సలహా యిచ్చే అర్హత ప్రభుత్వానికిలేదని అన్నారు.

శ్రీ శివచంద్ర జా (ఎస్. ఎస్. పి.) మాట్లాడుతూ, పరిస్థితిని విస్పష్టంగా ప్రకటించాలని కోరారు.

న్యూఢిల్లీ, డిశంబరు 14 : భారత్‌కు మైత్రి సంబంధాలు గల దేశాలపై ఉత్తర కొరియా దౌత్య కార్యాలయం భారత్‌లో ఉపసంహరణ వివర్నల చేయడం అపచితమన్న విషయాన్ని జాతీయ ప్రభుత్వం ఉత్తర కొరియా దౌత్యాధికారి దృష్టికి తీసుకు వెళ్లింది.

రైల్వేలనిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించేపథకం

త్వరలో ప్రకటించనున్నట్టు రాజ్యసభలో మంత్రి నందా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 14: రైల్వేల నిర్వహణలో రైల్వే సిబ్బందికి విస్తృత భాగస్వామ్యం కల్పించే పథకం తాము త్వరలో ప్రకటించనున్నట్టు రైల్వేమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ ఎం. కె. మెహతా ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ విషయంలో ఇప్పటికే కొంత ప్రగతి జరిగిందని, అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య, భారత రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్యలతో సంప్రదించి వివరాలు రూపొందించడం జరుగుతున్నదని చెప్పారు.

ప్రస్తుతానికి రైల్వే బోర్డులో ఉద్యోగులకు ప్రాతినిధ్యం కల్పించే ప్రతిపాదన లేదని శ్రీ నందా శ్రీ మోహన్ ధారియాకు తెలిపారు. ఈ విషయం జాగ్రత్తగా పరిశీలించవలసి ఉన్నదన్నారు.

ఈ క్రింది పద్ధతులపై కార్మికుల భాగస్వామ్యానికి నిర్ణయాలు జరుగుతాయని శ్రీ నందా చెప్పారు. వివిధ సాయిలో రైల్వేల నిర్వహణను గురించిన నివేదికను కార్మిక ప్రతినిధులకు సమర్పిస్తారు. మార్పులు తలపెట్టేటప్పుడు కార్మికుల ప్రతినిధులతో సంప్రదించేందుకు తగిన సంప్రదింపుల యంత్రాంగాన్ని రూపొందిస్తారు. రైల్వే కాలనీలో నివసించే వారి సమస్యల పరిశీలనకు ఉపసంఘాలు కార్యక్రమాల నిర్వహణలో కార్మికులకు అధికమైన పాత్ర వుండేందుకు వీలుగా రైల్వే కాలనీలో కార్మిక సంఘాలు ఏర్పాటు చేస్తారు.

రైల్వే వినియోగదారులకు నిర్వహణలో జవాబుదారీ అవకాశాలను గురించి కూడా పరిశీలన జరుగుతుందని మంత్రి చెప్పారు.

నేపాల్ ప్రధాని ఈనెల 10న భారత్‌కు రాక

ఒట్టావా, డిసెంబరు 14: నేపాల్ ప్రధాని శ్రీ ఇటియట్ ట్రిపువీ జనవరి 10 న భారత దేశాన్ని సందర్శించి, నాలుగు రోజులు పర్యటిస్తారు.

సింగ్‌పూర్‌లో జరిగే కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనడానికి ఆయన వస్తున్నందున దూరప్రాచ్య, కామన్‌వెల్త్ దేశాలలో పర్యటనకు ఏర్పాట్లు జరిగాయి. జనవరి 6 నుంచి 9 వరకు పాకిస్తాన్‌లో 22 నుంచి 25 వరకు ఇండోనేసియాలో 26 నుంచి 28 వరకు శ్రీ లంకలో ఆయన పర్యటిస్తారు.

పడవారిపై పన్నులు రద్దు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 14 : గమలలో పనిచేసే పడ్డెర వారిపై విధించే పన్నులను రద్దు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభలో వెల్లడించారు.

నయా బ్రాహ్మణులు, రజకులపై పన్నురద్దుచేస్తున్నారా అని సభ్యులు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం పర్యటించగా, వారిపై వృత్తి పన్నులోపాటు లైసెన్సు సుంకం కూడా రద్దు అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ పన్నుల జాబితాలోనుంచి కూడా రద్దు చేయాలని శ్రీ గౌతు లచ్చన్న (స్వ) సూచించగా, అది పరిశీలనలో వున్నదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో సంయుక్త విధాయకదళ ప్రభుత్వం వృత్తి పన్నును పూర్తిగా ఎత్తివేసిందని, వారికంటే ఎక్కువ అభ్యుదయ దృష్టి కలిగిన వారము అని చెప్పుకొన అధికార కాంగ్రెస్ పార్టీవారు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అవిధంగా వృత్తిపన్ను పూర్తిగా ఎందుకు రద్దు చేయరు అని డాక్టర్ టి. వి. ఎస్. ఎస్. చలపతి రావు (వ కాం) అడిగారు.

ముఖ్యమంత

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. మార్గశిర బ. తదియ

1970 సం. డిసెంబరు 15 మంగళవారం
సూర్యోదయం : బ. తదియ : రా. 3.59, పున్నమి : రా. 10.37, పర్వం ఉ. 9.5 మొదలు 11.34 వరకు.

1970 సం. డిసెంబరు 16 బుధవారం. బుధ : బ. చవితి : రా. 5.43, పున్నమి : రా. 12.43 పర్వం ఉ. 7.19 మొదలు 9.03 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నది సేయకునిరి
పరాయణము పరమ ధర్మ పథము కిన్నీ
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. మార్గశిర బ. తదియ
మంగళవారం

తిరిగి అనావృష్టి

—:o:—

తిరిగి రాష్ట్రంలో అనావృష్టిని గురించి వార్తలు వస్తున్నాయి ఒకే జిల్లానుంచి కాదు. అనేక జిల్లాలనుంచి వస్తున్నాయి. ఇటు రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలనుంచి, కోస్తా జిల్లాలలో వెల్లూరు, శ్రీకాకుళం నుంచి ఈ అనావృష్టి వార్తలు కొంత కాలంగా వస్తున్నాయి. జలాధారాలు లేని మెట్ట ప్రాంతాలలో ఈ పరిస్థితి విపరీతంగా ఉన్నట్లు చెప్పబడుతున్నది. నెల్లూరు జిల్లాలో చెరువులలో నీళ్ళు లేక, వాని క్రింద ఉన్న కిట్టులో వేసిన పంటలు ఎండిపోయినాయి. అనంతపురం జిల్లాలో హిందుపురం, మడకశిర, కదిరి తాలూకాలలో పంటలు అధాన్న స్థితిలో ఎండిపోయినట్లు చెప్పబడుతున్నది. కడప జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని ఇటీవల మైలవరం—శ్రీశైలం ప్రాజెక్టు మహాసంఘంలో తీర్మానం చేశారు. ఈ మధ్య ఒకటి అరా సంవత్సరం తప్ప, ఆ క్రితం వరసగా 3 ఏళ్ళపాటు రాష్ట్రం అనావృష్టి బాధలు అనుభవించింది. అప్పుడు కూడా ఇప్పుడు ఈ దెబ్బ తగిలిన ప్రాంతాలలోనే అనావృష్టి అధికంగా సంభవించింది. రాష్ట్రంలో చాలా భాగం వెనుకబడిన ప్రాంతం కావడం అందులో ఎక్కువ భాగం అనావృష్టి బాధకు తరచు గురియవుతూ వుండటం మూలాన రాష్ట్ర ప్రభుత్వం వీనికి సంబంధించి కొన్ని కొత్త కార్యక్రమాలను ఆలోచించింది. కేంద్రప్రభుత్వం కూడా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి గాను ప్రత్యేక కార్యక్రమాలను సిద్ధం చేయించింది. అయితే ఈ అనావృష్టిబాధను కొంతవరకు ఉపశమింప చేయవచ్చునుగాని తీర్చలేము. అనావృష్టి అన్నది ఒకానొక ప్రకృతి వైపరీత్యం. దానిని తిట్టుకోవడం కూడా శాస్త్రజ్ఞులు కొన్ని మార్గాలను కనిపెట్టి ఉన్నారు. ముఖ్యంగా అడవుల పెంపకం, ఇటువంటి పరిస్థితికి ఒక విరుగుడుగా భావించబడుతున్నది. ఒకసంవత్సరం వర్షాలు సరిగా ఉంటే ఎమి, లేకపోతే ఏమి, ఈ ప్రాంతాలలో కొన్నింటిని తరచు ఏమిటి నిత్యంగానే అనావృష్టి ఏర్పడి సాగుతున్నది. మెట్ట వ్యవసాయ ఉత్పత్తులను పెంపొందించడం, చెరువులను బాగు చేసి, వానికి నీటి సౌకర్యం లేకుండా చేయడం, గట్టువుబావులు దింపి నీటి వసతి చేకూర్చడం మొదలైన కార్యక్రమాలద్వారా కూడా ఈ అనావృష్టి ప్రాంతాల ప్రజలలో కొనుగోలు శక్తి పెరిగే పనులు చేపట్టవలసి ఉంటుంది. అంటే మన రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ప్రాంతాలకు సంబంధించిన అంశం ఇది. అందుకుగాను కార్యక్రమాలు రూపొందింపబడితే ఈ అనావృష్టివలన వచ్చే బాధ ఎంతవరకు సగం తగ్గుతుంది.

—:o:—

బీహార్ అసెంబ్లీకి ఉపఎన్నికలు

కొన్నిచోట్ల ప్రత్యర్థివర్గాల మధ్య కొట్లాట

పాట్నా, డిసెంబరు 14 : నిన్న బీహార్ శాసనసభకు గోవింగపూర్ నియోజకవర్గం నుంచి జరిగిన ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా స్వల్ప సంఘర్షణలు, ప్రత్యర్థివర్గాల ఒకచోట కాల్పులు జరుపుకోవడం జరిగినది.

మరి మూడు నియోజకవర్గాలు బాల్ని, మిర్యా, తారోలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగినదని విన్న యం ం ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

గోవింద ర్‌పై ట్రక్కులో వెడుతున్న 34మందిపర్వ ఆయుధాలు వున్నందున వారి అరెస్టు చేశారు.

వారి నుంచి 7 రివాల్వర్లు, నాటు తుపాకీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బద్వారా పోలింగ్ కేంద్ర బయట జరిగిన కాల్పుల సంఘటనలో ఒక వ్యక్తి గాయపడ్డాడు.

గోవిందపూర్‌లోని రుపాపో పోలింగ్ కేంద్రంలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీమతి గాయత్రీదేవి పోలింగ్ ఏజంటును కొందరు ప్రత్యర్థి వర్గంవారు బయటకు లాగివేసినట్లు ఆరోపింపబడింది. పోలింగ్ ఏజంట్ విమ్లా దేవ్ సింగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

—:o:—

న్యూఢిల్లీ, డిసెంబరు 14:—అంతర్జాతీయ ద్రవ్య నిధికి భారతదేశం వచ్చే పక్షం రోజులలో 11 కోట్ల 75 లక్షల డాలర్లను చెల్లిస్తుంది. దీనిలో 4 కోట్ల 75 లక్షల డాలర్లు కో ంపెంపుదల క్రింద బంగారం రూపంలో చెల్లింపు 7 కోట్ల డాలర్లు యీ నిధికి బాకీ ఉన్న చెల్లింపులక్రింద భారతదేశం యిస్తున్నది.

మధ్యంతర ఎన్నికలపై శాసనసభలో ప్రశ్నలు

ప్రధానమంత్రి తనతో ఏమీ సంప్రదించలేదని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి జవాబు

ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాద్ డిసెంబరు 14

రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరుగుతాయా, లేదా అనే విషయం నేడు శాసనసభలో ప్రముఖంగా ప్రస్తావనకు రాగా, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇందుగురించి ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిరాగాంధి, ముఖ్యమంత్రిగా తమనేమి సంప్రదించలేదని చెప్పారు.

ఈ రోజు పత్రికలలో ఇందు గురించి వార్తలు వచ్చాయనీ, ముఖ్యమంత్రి ఈ విషయంలో చెప్పేది ఏమయినా ఉన్నదా అని డాక్టర్ టి.వి.ఎన్. చలపతిరావు (ప్రతిపక్ష కాంగ్రెసు) ప్రశ్నోత్తరాల సమయం అనంతరం అడిగారు.

ఈ వ్యవహారంలో ఆయన) శ్రీ బ్రహ్మానందరెడ్డి)కి ఏమి సంబంధం ఉన్నదని సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ప్రశ్నించగా, రాజకీయంగా పార్టీ దృష్ట్యా, పరిపాలన దృష్ట్యా ఆయనకు దీనిలో సంబంధం ఉంటుంది కదా అని డాక్టర్ చలపతిరావు అన్నారు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (అ.క.) : కేంద్రం ముఖ్యమంత్రిని ఈ విషయంలో సంప్రదించింది అధ్యక్షా.

శ్రీ కోన ప్రభాకరరావు (ప్ర. కాం.) : శాసనసభను రద్దు చేయడం విషయంకూడా సంప్రదించారా ? సభ్యులుగా మాకు ఇది అవసరంకాదా ?

ముఖ్యమంత్రి : అధ్యక్షా ఈ విషయాన్ని గురించి నేను ఎలా చెప్పగలను ? మధ్యంతర ఎన్నికలు రావచ్చు, రాకపోవచ్చు.

శ్రీ లచ్చన్న : రావచ్చు, రాకపోవచ్చు అనే మాటయితే వారి సమాధానం అక్కరలేదు. విషయం ఏమంటే, వారి (ముఖ్యమంత్రి) అభిప్రాయం అడిగారా ? లేదా ?

ముఖ్యమంత్రి : ప్రధానమంత్రి నన్ను అడగలేదు.

శ్రీ లచ్చన్న : అధికారికంగా అడుగలేదా ?

డాక్టర్ చలపతిరావు : ఇటువంటి విషయంలో ప్రధానమంత్రి మిమ్మల్ని సంప్రదించడం లేదు అని మేము అనుకోవచ్చా ?

ముఖ్యమంత్రి జవాబిస్తూ, మధ్యంతర ఎన్నికలు రాష్ట్రానికి సంబంధించినంత మటుకు అయితే నన్ను సంప్రదించడం జరుగుతుందని, పార్లమెంటుకు జరుగవలసి ఉంటే, ఎందుకు సంప్రదిస్తారని చిరునవ్వు నవ్వుతూ, ప్రధానమంత్రి ప్రధానమంత్రిగా ఈ విషయంలో ముఖ్యమంత్రిగా నాతో సంప్రదించలేదు అని సభ్యుల నవ్వుల మధ్య అన్నారు.

ఆ తరువాత శ్రీ లచ్చన్న వేసిన మరొక ప్రశ్నకు జవాబిస్తూ, శాసనసభను రద్దు చేయడం అనే ప్రశ్నే లేదని ముఖ్యమంత్రి అన్నారు.

సు పసిద్ధ జర్మన్ వాగ్గేయకారుడు లుడిగ్‌వాన్ బీథావన్ ద్విశతవార్షిక జయంతి సందర్భంగా తంతి తపాలాశాఖవారు విడుదల చేయనున్న ప్రత్యేక తపాలబిళ్ల.

అధిక వ్యవసాయ అభివృద్ధికి కాస్ట్ ఎకౌంటింగ్ తోడ్పాటు

ఢిల్లీ గోష్ఠిలో డాకర్ గాడిల్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 14 : టాడ్ కమిషన్ ఇటీవల నిర్వహించిన పనితీరు పరిశీలనగా ధరలను నిర్ణయించే పద్ధతులు క్లిష్టతరమైనవిగా వున్నవని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డి.ఆర్. గాడ్గిల్ నిన్న ఇక్కడ జరిగిన ఒకగోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

నేటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ధరల నిర్ణయాన్ని చేయనిపక్షంలో కట్టుదిట్టమైన ఆర్థికవ్యవస్థను మనం ఆశించలేమని శ్రీ గాడ్గిల్ పేర్కొన్నారు.

వారులను చేసుకోనే ఆలోచన లేకపోవడం వల్లనే అధిక వ్యయ భారంతోకూడిన ఆర్థిక వ్యవస్థ మనదేశంలో కొనసాగుతున్నదనిఅన్నారు.

కాస్ట్ ఎకౌంటింగ్‌ను ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల నిర్వహణలోగల లేదాలను క్రమంగా గమనించగలిగితే కాస్టింగ్‌లో అవసరమైన మార్పులు ప్రవేశపెట్టగలరని శ్రీ గాడ్గిల్ సూచించారు.

ఆర్థిక రంగం పురోగతికి కాస్టింగ్ ముఖ్యమైన సాధనంగా పరిగణించాలని ఏ రంగాలు మెరుగుపడాలో సూచించకపోతే ఆర్థిక వ్యవస్థ పురోగమించడం అసాధ్యమని అన్నారు.

సాంఘిక ప్రయోజనాలను, లక్ష్యాలను ప్రైవేట్‌రంగం కొన్ని సందర్భాలలో నిర్లక్ష్యం చేయవచ్చునని, కాని కాస్ట్ ఎకౌంటింగ్ తమ వృత్తి ధర్మంగా తీర్థాను, తాము పొందిన పరిజ్ఞానాన్ని మన విశ్రమ ఆర్థిక విధానంలో ఆర్థికాభివృద్ధి ప్రాధాన్యాంశాన్ని తగు విధంగా తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాల పునర్విభజనం

బెంగుళూరు, డిసెంబరు 14 : ప్రతి రాష్ట్రంయొక్క పరిమితిని క్రమాణీకరిస్తూ దేశంలో రాష్ట్రాలను పునర్విభజనం చేసేందుకు తిరిగి రాష్ట్రపునర్విభజనసంఘాన్నొకదానిని ఏర్పాటు చేయాలని భారత రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ కార్యవర్గం కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించింది.

ప్రభుత్వంచే వినిమయ వస్తువుల ఉత్పత్తి

లోకసభ మంత్రి ఎం. ఆర్. కృష్ణ ప్రకటిస్తే

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 :

ప్రభుత్వ రంగంలో కొన్ని వినిమయ వస్తువులను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది.

వీటిలో పిల్లల ఆహారాలు బేబీఫుడ్, పైర్లు, ట్యూబులు, ఎలక్ట్రిక్ పంకాలు, స్విచ్ గేర్లు, ఎలక్ట్రోడ్స్ మొదలైనవి ఉన్నాయి.

శిస్తువసూలు రద్దు : ముఖ్యమంత్రి వివరణ

(1 వ పేజీ తిరువాయి)

మైన వివేచన పంపవలసిందిగా కలెక్టర్‌ను లభేశించడం జరిగిందని తెలియజేశారు. దానిని పరిశీలించి అవసరమైన చర్య గైకొనడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వాతావరణ పరిస్థితులు సరిగా లేని కారణంగా దెబ్బతిన్న రైతుల విషయంలో ప్రభుత్వం సానుభూతితో వ్యవహరిస్తుందని, రెవిన్యూ మంత్రి సభలో యిచ్చిన హామీ అమలు జరగడం లేదని, ప్రశ్నోత్తరాల సమయం అనంతరం సభ్యులు ఫిర్యాదు చేసినప్పుడు ఈ సమస్య ప్రస్తావనకు వచ్చింది.

సభలో ప్రకటనలు చేసేటప్పుడుమంత్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు. రెవిన్యూమంత్రి రైతు పక్షపాతి అన్నది సభ్యులకు తెలిసిన విషయమేనని, అయితే ఆయన రైతులకు ఎందుకు సహాయపడలేక పోతున్నారో అర్థం కావడం లేదని, శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

శిస్తు చెల్లించగలిగిన వారి విషయంలో ప్రభుత్వం మెత్తగా వ్యవహరించజాలదని, మంత్రి స్పష్టం చేశారు.

బకాయిలు వసూలు చేయవలదని సామూహిక ఉత్తర్వులు జారీ చేయడానికి అవకాశం లేదని ముఖ్యమంత్రి ప్రకటించిన అనంతరం సభాపతి మాట్లాడుతూ, కలెక్టర్లు సరిగా వ్యవహరించడం లేదని, అక్రమ చర్యలకు పాల్పడు తున్నారన్నది సభ్యుల ఫిర్యాదని అన్నారు. శిస్తు చెల్లించగల స్థితిలో లేనివారిపట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించాలని ఆయన చెప్పారు. శాసన సభ్యుని విషయంలోనే ఇబ్బంది పెట్టడం జరుగుతూవుంటే యితరుల విషయం ఏలా వుంటుందని ఆయన ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి: గౌరవ సభ్యుని విషయం పరిశీలించబడుతుంది. శాసన సభ్యుల విషయమైనా, యితరుల విషయమైనా సాధ్యమైనంతగా సానుభూతి చూపడం జరుగుతుంది.

ఇబ్బందులు పెట్టడానికి సంబంధించిన పండర్భాలను పరిశీలించడం గాక, యిబ్బందులు పెట్టబడకుండా చూడడం అవసరమని, శ్రీ లచ్చన్న అన్నారు. అధికారులు రైతులను యిబ్బంది పెడుతున్నట్లు బుజువైతే ప్రభుత్వం చర్య గైకొంటుందా అని ఆయన ప్రశ్నించారు. రైతులకే గాక ప్రభుత్వానికి కూడా సహాయ పడాలన్నదే సభ్యుల ఉద్దేశ్యమని ఆయన అన్నారు.

తెలంగాణా ఐక్య సంఘటన ఉపనాయకుడు శ్రీ కె. అయ్యతరెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతంలో నాలుగు సంవత్సరాలుగా జమాబందీ పూర్తి కాలేదని, యిప్పుడు అధికారులు అకస్మాత్తుగా శిస్తు వసూళ్ళు ప్రారంభించారని అన్నారు. దీనివల్ల రైతులు ఎన్నో యిబ్బందులకు గురియవుతున్నారని ఆయన చెప్పారు.

తెలంగాణా అయినా, ఆంధ్రప్రాంతమైనా పరిస్థితి ఒక్కటేనని, ప్రభుత్వం అన్ని విషయాలను పరిశీలించగలదని ముఖ్యమంత్రి అన్నారు.

నేడు రాజ్యసభలో శ్రీ ఎం. కె. మెహతా అడిగిన ప్రశ్నకు పారిశ్రామికాభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ జవాబిస్తూ యీ పథకాన్ని ఖరారు చేయడానికి ముందు, యీ ప్రాజెక్టుల సాంకేతిక, ఆర్థిక సౌలభ్యాలను గురించి సమగ్ర నివేదికలను పొందినట్లు చెప్పారు.

ప్రభుత్వ రంగం సంస్థల పాత్రనువిస్తారం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ, యీ రంగంలోనికి వినిమయ వస్తువుల పరిశ్రమలనుకూడా తేలనుకున్నదనీ అన్నారు.

ఈ ప్రభుత్వ రంగం సంస్థల వాటా పెట్టుబడిలో కొంతభాగాన్ని ప్రజలనుంచి సేకరించడం జరుగు తుందన్నారు. ప్రజలు పాల్గొనడం అన్నది ఆయా ప్రాజెక్టుల పరిమాణం, స్వభావాలమీద ఆధారమై పెట్టుబడి, ప్రజలనుంచి వచ్చే ఉత్పాదనపై ఆధారపడివుంటుంది.

కొత్తగాతలపెట్టిన యీ ప్రభుత్వరంగం సంస్థలలో జీవితబీమా సంస్థ, ఇతరప్రభుత్వ ఆర్థిక సహాయ సంస్థల వాటాలరూపంలో పెట్టుబడులు పెట్టవచ్చునోమోని ఇవ్వలేనని శ్రీ మెహతా ప్రశ్నకు శ్రీ కృష్ణ జవాబు ఇచ్చారు. ఈ సంస్థలకు పెట్టుబడికంత అవకాశం ఉన్నదన్నారు.

వినిమయ వస్తుపరిశ్రమలలో ప్రభుత్వం ప్రవేశించడానికి ప్రధాన కారణం ప్రయివేట్ రంగంలోని ఉత్పత్తులకు హెచ్చు ధరలను వసూలు చేయడమని శ్రీ కృష్ణ వివరించారు.

శ్రీ బి. ఎస్. అంటావి, శ్రీ కులకర్ణి, శ్రీ అర్జున్‌అరోరా ప్రశ్నలకు శ్రీ కృష్ణ సమాధానం ఇస్తూ, ప్రభుత్వ రంగం పరిశ్రమలను విస్తృతం చేయడం ప్రభుత్వ విధానమన్నారు గత 15 ఏళ్ళలోను ప్రభుత్వ రంగం పెట్టుబడి రు 81 కోట్లు నుంచి రు 3600 కోట్లకు పెరిగిందని చెప్పారు.

వ్యవసాయోత్పత్తి పెంపుదలకు కృషి

ప్రత్యేక వ్యవసాయ పారిశ్రామిక మండలిని ఏర్పాటు చేయాలని ఢిల్లీగోష్ఠిలో సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 : వ్యవసాయక పరికరాల తయారీ, మార్కెటింగ్‌ను పెంపొందించడానికి జాతీయ స్థాయిలో భారత్ వ్యవసాయిక పారిశ్రామిక మండలిని ఏర్పాటు చేయాలని ఇక్కడ జరిగిన ఒక గోష్ఠిలో సూచించారు.

భారత్ ఎరువుల సంఘం ఆధ్వర్యాన మూడు రోజులపాటు జరిగిన ఈ గోష్ఠిలో ముఖ్యంగా ప్రస్తుతం దేశంలోని సస్య విస్తరణ అవసరాల దృష్ట్యా వ్యవసాయ పరికరాల ఉత్పత్తి, మార్కెటింగ్ విషయంలో సవ్యమైయ మైఖరి అవలంబించడం అవసరమని అభిప్రాయపడడం జరిగింది.

పరిశ్రమలు, వాణిజ్యసంఘాలు, పెద్ద సరఫరాసంస్థల ప్రతినిధులతో ఈ మండలి [illegible] సూచించారు.

వ్యవసాయంలో ప్రధానమైనవి ఎరువులు కనుక, ఈ సమగ్ర మైఖరిని రూపొందించడంలో ఎరువులఉత్పత్తిదారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరడం జరిగింది. ఇందుకు మొదటివారుగా ఎరువు ఉత్పత్తిదారులు ఎరువులను తమ డీలర్స్‌ద్వారా రైతులకు అందజేయాలని, తర్వాతనే మార్కెటింగ్‌కు వినియోగించేదారులకి విత్తనాలు, సస్య రక్షణ సాధనాలు, వ్యవసాయ పరికరాలు, యంత్రాలు అభ్యమయ్యే విధంగా ఆయా ఉత్పత్తిదారులతో ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

వెంకటప్పయ్య సంఘం సూచించి విధంగా వెంటనే ఎరువుల సరఫరా పథకం సంస్థను ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.

కాంగ్రెసుచీలిన ఏడాదితర్వాత ఉభయ పార్టీల పరిస్థితి

న్యూఢిల్లీ, డిసెంబరు 14: కాంగ్రెస్ పార్టీ చీలిపోయి ఏడాదికి పైగా అయింది. ఇప్పుడు శ్రీ నిజలింగప్ప నాయకత్వంలోని కాంగ్రెస్, శ్రీ జగ్‌జీవన్‌రామ్ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీల పరిస్థితి ఏమిటి?

ఇటీవల జరిగిన యీ ఉభయ పార్టీల ఎ. ఐ. సి. సి. సమావేశాలు పరిశీలిస్తే యీ ప్రశ్నకు జవాబు లభ్యం కావచ్చు. అక్టోబరు 13,14 తేదీలలో పాట్నాలో కొత్తకాంగ్రెస్ డిశంబర్ 5, 6 తేదీలలో సంస్థా కాంగ్రెస్ ఎ. ఐ. సి. సి.లు అయిగాయి.

అధికార కాంగ్రెస్ 1967 లో ఆమోదించిన దశసూత్ర కార్యక్రమంలో ఒకటయిన రాజభరణాల రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకున్న తర్వాత కొద్ది కాలానికి యీ రెండు సమావేశాలు జరిగాయి.

పార్లమెంటులో రాజభరణాల రద్దు బిల్లుకు సంస్థా కాంగ్రెస్ వ్యతిరేకంగా వోటుచేసింది. పార్లమెంటులో యీ బిల్లు వోటుపోయిన తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా రాజభరణాలను రద్దు చేయడంపై కొత్తకాంగ్రెసు పి. ఐ. సి. సి.లో ఎంతో సంతోషం, ఆనందం వ్యక్తమైంది.

లక్నో ఎ. ఐ. సి. సి. (సంస్థా కాంగ్రెస్)లో యు. పి. పక్షనేత శ్రీ గౌరీశంకర్‌రాయ్ రాజభరణాల రద్దుబిల్లును వ్యతిరేకించినందుకు సంస్థాకాంగ్రెసును నిశితంగా విమర్శించారు. "పార్టీలో విమర్శకులను నాయకులు పూర్తుకోబెట్టనచ్చు. కాని యీ బిల్లుకు వ్యతిరేకంగా వోటు చేయడం వల్ల పార్టీ ఆమోదించిన దశసూత్ర కార్యక్రమం విషయంలో పార్టీ వెనుకంజ వేసిందనడం యదార్థం. ఈ చర్యను సమర్థించుకోవడానికి ఎంత దీర ప్రవంగాలు చేసినప్పటికీ, పార్టీని చరిత్ర క్షమించదు" అని శ్రీ రాయ్ అన్నారు.

కొత్తకాంగ్రెస్ ఎ. ఐ. సి. సి.లో ఒక విషయం గోచరించింది. తక్కిన అన్ని విషయాలకన్నా దేశంలో దవర్జన్యాయుత విస్తరణం చెలరేగకుండా ఉండేందుకు రాజ్యాంగ సవర్దుతులద్వారా ఎంత త్వరిత గతిని ఆర్థిక సాంఘిక రంగాలలో మార్పులను తేవచ్చునే విషయంపట్ల యీ పార్టీ నాయకులు ఆందోళన చెందుతున్నారన్న భావం వ్యక్తమైంది.

భారతప్రజలు ఇదివరకు ఎప్పుడు లేనంతగా ఇప్పుడు మేల్కొన్నారనీ, వారు మెరుగైన జీవితంకోసంచూస్తున్నారనీ, దీనినిసాధించడానికి ఆలస్యం పనికిరాదనీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ జగజ్జీవన్‌రామ్, శ్రీ చవాన్ . ఇతర సీనియర్ నాయకులు ఆ రెండు రోజుల సమావేశంలోను పదేపదే చెప్పారు. రాజ్యాంగ పద్ధతులలో ఎంత మాత్రం జాప్యం లేకుండా సాంఘిక, ఆర్థిక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకు రాకపోతే భారతదేశాన్ని దవర్జన్య పూరిత విప్లవంమంచి ప్రమంచలో ఏకాక్షీ నిమక్షి చేయలేదన్నారు.

దేశంలోని పరిస్థితిని నాయకులు యీ విధంగా మదింపుపై ఎ.ఐ.సి.సి.లో చర్చలు సాగాయి. భూసంస్కరణల అమలును శీఘ్రతరం చేయాలనీ పట్టణ ఆస్తులపై పరిమితిని విధించడానికి వెంటనే నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలనీ, గ్రామీణ కార్యక్రమాలలోను, పరిశ్రమలలోను అధిక పెట్టుబడులు పెట్టడం ద్వారా హెచ్చు ఉద్యోగ అవకాశాలు కలుగ జేయాలనీ, ధరలను అరికట్టాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ కొత్త కాంగ్రెస్ ఆర్థిక విధాన తీర్మానంలో పేర్కొన్నారు.

తీర్మానంలో పేర్కొనకపోయినప్పటికీ, చర్చకు శ్రీ చవాన్ ఇచ్చిన సమాధానంలో యాదృచ్ఛికంగా ఎంతో విప్లవాత్మక విషయం బయటపడింది. అది దశసూత్ర కార్యక్రమంలో పేర్కొన్న దానికన్నా తీవ్రమైనది. శ్రీ చవాన్ తమ ప్రసంగం ముగింపు సమయంలో ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ చివరకు వ్యక్తిగత ఆదాయంపై పరిమితి విధించడానికి ప్రభుత్వం సుముఖంగా ఉన్నదని స్పష్టం చేశారు. అయితే ఈ విషయాన్ని ఆయన ఎంతో జాగ్రత్తగా చెప్పినా, విషయాన్ని మాత్రం స్పష్టంగానే చెప్పారు. ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని తీసుకురావడంలోను, వ్యత్యాసాలను తగ్గించే కార్యక్రమంలోను చివర జరిగేది వ్యక్తిగత ఆదాయంపై పరిమితి అన్నారు.

సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. తన అర్థిక తీర్మానంలో ధరల పెరుగుదలను, నిరుద్యోగ సమస్య తీవ్రతను, ప్రజలధరలను వైఫల్యానికి, 1975 నాటికి ప్రతి పౌరునికి ప్రాథమిక కనీస అవసరాలను తీర్చుటకు కార్యక్రమాలను అమలుపరచలేకపోవడంపై సభ్యుల్ని గర్హించింది. ఈ కనీస అవసరాలు కలుగజేయడం దశసూత్ర కార్యక్రమంలోని అన్ని అంశాలలోను ప్రధాన అంశం అని పార్టీ ప్రతినిధి చెప్పారు.

పట్టణ ఆస్తులపై పరిమితిని గురించి యీ తీర్మానంలో ఏమీ పేర్కొనలేదు.

ఈ సమావేశంలో ఆర్థిక పరిస్థితిని గురించి చర్చ జరిగినప్పటికీ, నాయకులు అలోచనతో యీ విషయాలు అత్యంత ప్రధానమైనవిగా తోచినట్లు కనుపించదు.

ఇంతకన్నా విభిన్నమైన విషయంలో నాయకుల మనిగి ఉన్నారన్న భావం స్పష్టముగా కలుగుతోంది. పార్టీ చీలిపోయినప్పటి నుంచి జరిగిన సంస్థా కాంగ్రెసు సమావేశాలలో మాదిరిగానే, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ముడిపడిపోలు ఉన్నదని వారు చెప్పారు. గాంధీనగర్‌లో జరిగిన కాంగ్రెసు మహాసభ, గత వేసవి కాలంలో ఢిల్లీలో జరిగిన ఎ.ఐ.సి.సి. లో మాదిరిగా లక్నోసమావేశంలోకూడా సంస్థా కాంగ్రెసు నాయకులు ప్రధానమంత్రిని దుయ్యబట్టారు.

మధ్యే ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తే, పార్టీ నామరూపాలు లేకుండా పోవచ్చునన్న భయం నాయకులలో కనిపించింది. అందువలన ఒకే విధమైన భావాలుగల పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని వారు కోరారు. ఈ విషయంలో శ్రీ నిజలింగప్ప, శ్రీ మొరార్జీదేశాయ్, ఇతరుల అభిప్రాయాలు ఒకటిగానే ఉన్నాయి.

ఈ విషయంపై పార్టీలో సర్దుబాటు బయటికి వచ్చాయి. గుజరాత్‌లోని ప్రముఖ నాయకులు పదవులను విడనాడడమో, పార్టీని విడనాడడమో జరిగింది. ఎన్నికలలో ఒంటరిగానే పోటీ చేయాలనీ, ఈ విషయంలో భయం చెందవలసిన పనిలేదనీ, అవిభక్త కాంగ్రెసుకు సరిపడని జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో పొత్తు కూడదని శ్రీ జస్వంత్ మెహతా, శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ ప్రభృతులు వాదించారు కాని ఫలితం లేకపోయింది.

పొత్తు కూడదని నాయకులను ఒప్పించే ప్రయత్నంలో ఒక ప్రతినిధి తమ పార్టీకి బలం ఉన్నదని లెక్కలు చూపాడు. సంస్థా కాంగ్రెసు మూడు రాష్ట్రాలలో మాత్రమే — రెండు సాంత ప్రభుత్వాలు, మరొకటి యు.పి.లో సిద్ధమ ప్రభుత్వం అధికారంలో ఉన్నా 16 నుంచి 17 కోట్ల ప్రజలను పాలిస్తున్నదనీ, కాని కొత్త కాంగ్రెసుకు 12 నుంచి 13 కోట్ల మంది ప్రజలపై మాత్రం అధికారం ఉన్నదనీ, అందువల్ల పార్టీని గురించి నిరాశ చెందనక్కరలేదని ఆయన వాదించాడు.

జనసంఘంతో మనం పొత్తుపెట్టుకుంటే, ముస్లింలీగ్‌తో పొత్తు పెట్టుకున్నందుకు కొత్త కాంగ్రెసును ఏ విధంగా నిందించగలమని పలువురు ప్రతినిధులు ప్రశ్నించారు.

కాని ఆ వాదంవల్ల ఫలితం లేకపోయినది. శ్రీమతి తారకేశ్వరిసిన్హా మాట్లాడుతూ పొత్తుద్వారా తప్పనే, పార్టీ మనుగడకు అవకాశాలు తక్కువ అని వాదించారు.

ధైర్యానికి, పిచ్చిధైర్యానికి లేదా ఉన్నదనీ, పిచ్చిధైర్యంతో ప్రజలకి దువికితే మరణం సంభవించగలదనీ, శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

సంస్థా కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధాలు పెంచుకో, యీ పార్టీ ప్రాబల్యపడి జనసంఘ్, స్వతంత్రపార్టీలు తమ సైద్ధాంతికమ, విధానాలను, అభిప్రాయాలను మార్చుకొనవచ్చునని యు. పి. సీనియర్ నాయకుడు శ్రీ సి. బి. గుప్తా చెప్పగా రెండో దశంగా జరుగు కూడదని పోనీ గ్రహిస్తాని తరువాతివక్త వర్ణించాడు.

ఈ విధంగా పార్టీ మనుగడపై నాయకులలో భయం స్పష్టమైంది. పార్లమెంటు లోను బయట పోరాడుతు సంపారించడానికి ప్రజాస్వామ్య రక్షణ నినాదాన్ని యీ పార్టీ చేపట్టింది.

అవిభక్త కాంగ్రెస్ ప్రజాస్వామ్య సౌధంపై కట్టబడిఉన్నదనీ, కాని మనం ప్రజాస్వామ్యాన్ని తీసుకుని సోషలిజాన్ని గాలికి వదలి వేస్తున్నామనీ ఒక ప్రతినిధి అన్నాడు.

పార్టీ అత్యున్నత స్థాయిలో కూడా సమైక్యత లేదని యీ చర్చలలో వెల్లడయింది. కొన్ని నెలల క్రితం మహాత్తర సంఘటన ఏర్పాటుకు తొలి ప్రయత్నాలు జరిగినప్పటి నుంచీ శ్రీ మొరార్జీకి, డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్‌కు బేధాభిప్రాయాలున్నా, అని అక్టోబర్ ఎ. ఐ. సి. సి.లో బయటికి వ

మైలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి అదనంగా డబ్బు

కేటాయించాలని రాష్ట్రప్రభుత్వానికి

మైలవరం-శ్రీశైలం ప్రాజెక్టు మహాసభ విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

ప్రొద్దుటూరు, డిసెంబరు 14: మైలవరం ప్రాజెక్టు (రిజర్వాయర్)కు అదనంగా డబ్బు కేటాయించి, రెండేళ్ళలో ప్రాజెక్టు పని పూర్తి చేయాలని, శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా కృష్ణానీటినిమైలవరానికి నుల్లించాలని రాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ మైలవరం—శ్రీశైలం ప్రాజెక్టు మహాసభ తీర్మానించింది.

ఇటీవల జమ్మలమడుగులో శ్రీ తాతిరెడ్డి పుల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన యీ మహాసభకు పెద్దముడియము, జమ్మలమడుగు, అర్కటవేముల, ప్రొద్దుటూరు తీర్మాల నుండి 1500 మంది రైతు ప్రతినిధులు హాజరైనారు.

ఈ మహాసభ సందర్భంగా జరిగిన బహిరంగసభకు 4 వేల మంది హాజరైనారు. శ్రీ నారాయణస్వామి దేవాలయ ఆవరణలో ప్రతినిధుల సభ జరిగింది.

పై తీర్మానంలో మహాసభ లుంకాయిలా పేర్కొన్నది. "మైలవరంప్రాజెక్టు పని ప్రారంభించి 4 సంవత్సరాలు అయినది. ఈ ప్రాజెక్టుకు కేటాయించిన డబ్బు రు 15 లక్షలు ఉద్యోగుల భవననిర్మాణాలకు మాత్రమే సరిపోయింది. ప్రాజెక్టు నిర్మాణం ఒక్క అడుగు కూడా ముందుకు పోలేదు. రాష్ట్ర ప్రభుత్వం కరువు పీడిత ప్రాంతమైన కడప జిల్లాలోని మైలవరం ప్రాజెక్టు పట్ల శ్రద్ధకనపరచటంలేదు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క యీ నిర్లక్ష్య ధోరణిని ఈ మహాసభ తీవ్రంగా గర్హిస్తున్నది.

ఆంధ్ర ప్రాంతానికి కృష్ణా నీటివాటాలో శాశ్వతంగా కరవు నివారణార్థం కడప, కర్నూలు జిల్లాలకు అవసరమైనంత నీరు సరఫరా చేయబడుతుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని ఈ మహాసభ కోరుతున్నది.

కడప జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడి వాయని, గనుక ప్రభుత్వం ఈ నిర్లక్ష్య నిరాదరణ వైఖరిని వీడనాడి, దీర్ఘకాలిక ప్రయోజనాలను సాధించే ఈ క్రింది చర్యలను తక్షణం తీసుకోవాలని కోరుతూ మహాసభమరొక తీర్మానం చేసింది. (1) మైలవరం పండించే ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి. శిస్తురెమిషన్ ప్రకటించి అప్పులు విరివిగా యివ్వాలి. కరువు పనులు చేపట్టాలి. (2) జిల్లా అంతటా భూగర్భ పరిశోధన గావించి ప్రభుత్వమే బావులను త్రవ్వించి పాలాలకు నీరు సరఫరా చేయాలి. లిఫ్టు ఇరిగేషన్ అవకాశమున ప్రాంతాలను పరిశీలించి పథకాలను రూపొందించి అమలు జరుపాలి. (3) మైలవరం, పులివెందల కాల్వ ప్రాజెక్టులకు అదనంగా నిధులు కేటాయించి, ఆ ప్రాజెక్టుల నిర్మాణం సత్వరంగా జరిపించాలి. (4) విద్యుత్ రేటును తగ్గించాలి. (5) తక్కువ వర్షపాతంతో పంటలు పండించే పరిశోధనాకేంద్రమును కడపలో నెలకొల్పాలి.

ఆహ్వాన సంఘం తరపున శ్రీ వి. సుబ్బారెడ్డి మహాసభ ప్రారంభకులను, ఉపన్యాసకులను వేదికమీదకు ఆహ్వానించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కుండా రామయ్య (ఎం. ఎల్. ఎ.) పరిచయ వాక్యాలు పలికారు. ఆయన తన స్వాగతోపన్యాసంలో పెన్న ఒడ్డునవున్న జమ్మలమడుగులో మంచి నీటి కొరత వున్నదని, కృష్ణా నీరు లేకుండా మైలవరం ప్రాజెక్టు ఉపయోగం లేదని అన్నారు.

శ్రీ తాతిరెడ్డి పుల్లారెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో యిలా అన్నారు: తుంగభద్ర, పెన్న నీటి సంపకంలో కడప జిల్లాకు అన్యాయం జరిగింది. కృష్ణా నీటిలో ఒక బొట్టు కూడా ఈ ప్రాంతానికి లభ్యం కావడం లేదు. చెరువులు, కుంటలు, తగిన మరమ్మతులు లేక నిరుపయోగమైనవి.

ఇంకా పలువురు వక్తలు ప్రసంగించారు.

మైలవరం— శ్రీశైలం ప్రాజెక్టు సమస్యపై ముఖ్యమంత్రి వద్దకు రాయబారం పంపాలని యీ సభ్యులతో ఒక కమిటీని మహాసభ ఎన్నుకున్నది. శ్రీయుతులు వానిలాల గోపాలకృష్ణయ్య, వై. పి. కృష్ణారావు, చిల్లా సుబ్బారాయుడు, కుండా రామయ్య, అల్. సూర్యనారాయణరెడ్డి (ప్రజా పార్టీ అధ్యక్షులు) టి. పుల్లారెడ్డి (జమ్మలమడుగు సమితి అధ్యక్షులు), ఎం. సుబ్బారెడ్డి, కె. మల్లుకొండ రెడ్డి, టి. నారాయణరెడ్డి, కె. తిరుమలకొండయ్య, బి. రామారెడ్డి, జి. రామసుబ్బారెడ్డి, పి. చిన్న కొండారెడ్డి తొండలదిన్నె చిన్న యిస్వారరెడ్డి, యస్. కె. రామిరెడ్డి, వై. వకీలారెడ్డి, పూడిలూరు బాలనాగిరెడ్డి, పూడల కొండయ్య. ఈ కమిటీకి శ్రీ వి. సుబ్బారెడ్డి కన్వీనరుగా వ్యవహరిస్తారు.

—:o:—

కుటుంబనియంత్రణ కేంద్రం నిర్వహణ

గుంటూరుజిలా రెడ్‌క్రాస్ సంఘం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిశంబర్ 14: గుంటూరు జిల్లా రెడ్‌క్రాస్ సంఘం ఇక్కడ తమ సంఘం భవనంలో త్వరలో అన్ని హంగులతో కుటుంబనియంత్రణ కేంద్రం ఏర్పాటు చేయ నానికి నిర్ణయించింది. సంఘం కార్యదర్శి శ్రీ వి. ఉమామహేశ్వరరావు ఈ విషయం తెలియజేశారు.

స్థానిక జూనియర్ చాంబర్‌వారు రెడ్‌క్రాస్ రజతోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీ ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొంటూ రెడ్‌క్రాస్ సంస్థ స్థాపన యుద్ధ కాలంలో అది చేసిన సేవలను వివరించారు.

గుంటూరుజిల్లా సంఘం గతమూడేండ్లుగా ఉత్తమ సేవలకు రాష్ట్ర స్థాయి షీల్డు గెలుచుకున్నదని ఆయన చెప్పారు. మదికొండూరులో 43 గృహాలను నిర్మించినట్లు ఆయన చెప్పారు. అంటువ్యాధుల ఆస్పత్రిలో రూ. 90 వేల వ్యయముతో విశ్రాంతి భవనం నిర్మించినట్లు శ్రీ ఉమామహేశ్వరరావు వివరించారు. సాంఘిక సేవలోను, సభ్యులను చేర్చిండడంలోను గుంటూరుజిల్లా రెడ్‌క్రాస్ సంఘం రాష్ట్రంలో అగ్రగామిగా ఉందని ఈ సంప్రదాయాలు కొనసాగేటందుకు ప్రజా సహకారం అవసరమని ఆయన అన్నారు.

ఈ సభకు జూనియర్ చాంబర్ అధ్యక్షులు శ్రీ ఆర్.వి.ఎస్. సుబ్బారావు అధ్యక్షత వహించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రామశేషు కార్యక్రమాలను వివరించారు. హిందూ కళాశాలలో తెలుగు సంస్కృతంలో ఉన్నత శ్రేణి మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతి నివ్వడానికి అధ్యక్షులు శ్రీ సుబ్బారావు రూ. 100 ల విరాళమిచ్చారు.

—:o:—

లక్నో, డిసెంబర్ 14: చంద్రమండలంపై గల రష్యన్ శకటం లూనోఖోడ్—1 తిరిగి పనిచేస్తున్నట్లు టాస్ ప్రకటించింది. నవంబరు 24 నుంచి చంద్రమండలంపై చీకటిలో వుండి ఈ శకటం పనిచేయలేదు.

నిన్న లూనోఖోడ్—1 భూమిపైకి తిరిగి చాయా చిత్రాలను పంపించింది. చంద్రమండలంపై భూమిపైనుంచీ పంపిన ఆదేశాల మేరకు తిరుగాడింది.

4వ కాలం తిరువాయి

ప్రదేశ్ కిసాన్ సమ్మేళన అధ్యక్షులుగా, ఆంధ్ర స్వతంత్ర పార్టీకి ప్రథమ అధ్యక్షులుగా జిల్లాలోర్డు ఉపాధ్యక్షులుగా రైతాంగ సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి గావించారు. వారి సేవలు ఎంతో అవసరమైన ఈ సందర్భంలో వారు మనలను విడిపోవటం ఆంధ్ర రైతాంగానికే తీరనిలోటు. యీ ఆపత్ సమయంలో వారి కుటుంబమునకు నా హార్దిక పూర్వకమైన సానుభూతిని తెలియ చేస్తున్నాను. యీ నెల 19వ తేది సాయంత్రం 4 గంటలకు ఘంటసాలలో మన నాయకుని దివ్యస్మృతికి సంతాప సభ జరుగును. అందు ఆచార్య రంగాజీ, సర్దార్ లచ్చన్న మున్నగువారు పాల్గొందురు. ప్రజానీకము విరివిగా పాల్గొన ప్రార్థన.

బూరంపాడు సమితిలో అభివృద్ధి కార్యక్రమాలు

మైనర్ ఇరిగేషనుకు రు. లక్షా 25వేలు రోడ్ నిర్మాణానికి రు లక్షా [illegible] వేలు మంజూరు

కొత్తగూడెం, డిశంబరు 14: భద్రాచలం జిల్లా బూర్గంపాడు పంచాయితీ సమితి ప్రాంతంలో మైనర్ యిరిగేషన్ పథకం క్రింద చిన్న నీటిపారుదల కార్యక్రమములకుగాను రూ. బకలక్షా 25 వేలు కేటాయింపబడినది. సమితి ప్రాంతంలో నూతన రోడ్డు నిర్మాణ పనులకుగాను ఒక లక్షా 5 వేలు కూడా మంజూరు చేయబడినది. ఈ నిర్ణయాలను బూర్గంపాడు పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం యిటీవల సమితి కార్యాలయంలో సమావేశమై గైకొనడం జరిగినది. సమితి అధ్యక్షులు శ్రీ జక్కం సీతారామయ్య అధ్యక్షత వహించారు.

బ్లాకు డెవలప్‌మెంటు అధికారి శ్రీ గుంటూరు సందానీ 1971—72 సంవత్సరాల బడ్జెటును, అంచనాల ఆదాయ, వ్యయ వివేదికలను సమర్పించారు. రోడ్డు మరమ్మత్తులకుగాను రు 20 వేలు, బూర్గంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణమునకు రూ. 26వేల 200లు స్థానిక పథ గర్హీత్తల కేంద్రభవన నిర్మాణమునకు రూ 14 వేలు కూడా సమావేశం రేటాయించినది.

1971—72 సంవత్సర కాలంలో వ్యయము రూ 15 లక్షల 40 వేలు కాగా, ఆదాయం రూ19 లక్షల 31 వేల 644లుగా చూపించబడింది.

బందరు జూదశాలపై దాడి

వ్యభిచారులకు శిక్షలు

బందరు, డిశంబరు 14: బందరులోని జూదశాలలోనికి డి. ఎస్. పి. శ్రీ బి. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇనుగుదురు సబ్—ఇన్‌స్పెక్టరు శ్రీ పి.వి. రమణరావు, వారి సిబ్బందితో జరిపిన దాడిలో ఆరుగురు ముకుటంవారి కిద్దోని మహ్మద్ జాఫర్ ఇంట్లో డబ్బులో కోత ముక్క ఆడుతున్నవారిని దాడిచేసి సేక్ గఫూర్‌మియా, మరో 15 మందిని, రు. 300 లు పట్టుకుని కేసు పెట్టారు. డిశంబరు 10 అర్ధరాత్రి ఈ దాడి జరిగింది.

అదే రోజు అసభ్యంగా ప్రవర్తిస్తున్న నేరం క్రింద పై అధికారులు దాడి చేసి 11 మంది స్త్రీలను పట్టుకున్నారు. వీరికి కోర్టువారు తలా రు. 25 లు వంతున జరిమానా విధించారు. (స్వ.వి.)

రైతులకు గొర్రెపోటి సేవలు

శ్రీ సుంకర సత్యనారాయణ జోస్యం

పమిడుపాడు, డిసెంబరు 14:— ఆంధ్ర ప్రదేశ్ స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ యిట్లు ప్రకటించినారు.

ఆంధ్ర రైతు ఉద్యమ నాయకులు శ్రీ గొర్రెపోటి వెంకట సుబ్బయ్యగారు యీ నెల 10వ తేదీ గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కన్నుమూసినందునే వార్త నన్ను దిగ్భ్రాంతుణ్ణి చేసినది. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీజీ పిలుపునందుకొని వారి సతీమణితో పాటు పెక్కుసార్లు కారాగార క్లేశములనుభవించి ఆంధ్ర రైతాంగానికే ఆదర్శమైన నాయకత్వాన్ని ప్రసాదించినారు.

గత పలుబది సంవత్సరాలుగా ఆచార్య రంగాజీ నాయకత్వం క్రింద గ్రామీణ ప్రజలు, ముఖ్యముగా రైతుల అభ్యున్నతికై వారొనరించిన నిస్వార్థ సేవ అనిర్వచనీయము. ఆంధ్ర

'మిగతా 2వ కాలంలో

తంతి తపాలా ఉద్యోగుల సమాఖ్యకు గుర్తింపు

జనవరిలోగా జరక్కపోతే ఆందోళన: కేంద్ర కార్యవర నిర్ణయం

విజయవాడ, డిశంబరు 14: 1971 జనవరి ఆధారంగా ప్రభుత్వం అఖిల భారత తంతితపాలాశాఖ ఉద్యోగుల సమాఖ్యను గుర్తించకపోతే ఆందోళన నడ్తుతులను అవలంబించాలని నిన్న యిక్కడ జరిగిన అఖిల భారత తంతితపాలాఉద్యోగుల సమాఖ్యకేంద్ర కార్యవర్గం నిశ్చయించింది

చాలా తక్కువ తాత్కాలిక సభ్యత్వం మంజూరు చేయటంపట్ల విచారం ప్రకటించి కనీసం 75 రూపాయలయినా వుండాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించింది.

రాజకీయ ఉద్దేశాలతో ప్రారంభించిన సమ్మెను భగ్నం చేసేందుకు ప్రభుత్వాన్ని బలపరచిన యీ సమాఖ్యకు గుర్తింపు ఇవ్వకుండా ప్రభుత్వం రిజిస్ట్రారు కానటువంటి ఒక తప్పుడు యూనియన్‌కు గుర్తింపు యివ్వటం జరిగిందని ఆందోళన వ్యక్తం చేస్తూ తీర్మానించారు.

సమాఖ్య అధ్యక్షులు శ్రీ టి మునుస్వామి అధ్యక్షతన పూర్ణానంద సత్రంలో జరిగిన యీ సమావేశానికి ప్రధాన కార్యదర్శి శ్రీ కె ఎస్. కాంజ్జే కూడా హాజరైనారు. 21 మంది కార్యవర్గ సభ్యులలోనూ 15 మంది యీ సమావేశానికి హాజరైనారు.

నిన్న సాయంత్రం కృష్ణాజిల్లా కాకాని టీచర్సు గిల్డ్ హాలులో బహిరంగసభ జరిగింది. శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు. శ్రీ టి. మునుస్వామి ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీయుతులు కె. ఎస్. కాంజ్జే, యు. ఆర్. ఆనార్, ఎస్. పి. ధర్మలింగం, టి. సారంగపాణి ప్రసంగిస్తూ యీ సమాఖ్య కార్మిక సంస్థకాదని, మత సంస్థ అనే కారణంగా గుర్తింపు నిరాకరించినందుకు తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ప్రభుత్వం కూడా పైనారిటీల పట్ల, బలహీనవర్గాలపట్ల నిర్లక్ష్య, ఉదాసీన వైఖరి అవలంబిస్తోందని ప్రభుత్వాన్ని కూలత్రోయుటానికి ఏమైనాచేసి వారినే ప్రోత్సహిస్తోందని అందువల్ల జాతీయభావాల శక్తులన్నీ ఏకమై సంఘ వ్యతిరేకశక్తులను ప్రతిఘటించా లన్నారు.

శ్రీ టి. వై. కోటేశ్వరరావు ప్రార్థనతో యీ బహిరంగ సభాకార్యక్రమం ప్రారంభమయింది. సమాఖ్య అసిస్టెంటు జనరల్ శ్రీకటారి శ్రీ వి. నాగవదాస్ స్వాగతం పలికారు. శ్రీ వి. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

సోమశిల ప్రాజెక్టు ప్రయోజనాలు

కేంద్రమంత్రి డా॥ కె. ఎల్. రావు వివరణ

నెల్లూరు, డిసెంబరు 14: సోమశిల వద్ద డాము, కాలవలను నిర్మిస్తే ఇప్పటి కరువుకన్న 1.75 లక్షల ఎకరాలకు నమ్మకంగా నీరు సప్లయి అవుతుందనీ మరో రెండు లక్షల ఎకరాలకు సాగులోకి వస్తుందని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలిపారని తెలుస్తోంది.

సోమశిల ప్రాజెక్టుపై ప్రత్యేక సంచిక వేస్తున్న ఆంధ్రదేశం అనే వార పత్రిక సంపాదకుడు శ్రీ ఎం. అహ్మద్ ఇస్మాయిల్‌కు టెలిగ్రాం ద్వారా పంపిన ఒక సందేశంలో డాక్టర్ రావు ఇలా చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ పెన్నానది మూడవ పెద్దనది. కర్నూలు జిల్లాలో 1.76 లక్షల ఎకరాలు ఇరిగేషన్ క్రింద వున్నాయి. అది పూర్తిగా వర్షప్రవాహంపైన ఆధారపడి వుంటున్నది. రు 21 కోట్ల వ్యయంతో సోమశిల వద్ద డాము, కాలవల వరసను నిర్మిస్తే ఇప్పటి 1.75 లక్షల ఎకరాలకు మరో లక్షల ఎకరాలకు నమ్మకంగా నీటి సప్లయి సమకూర్చుతుంది. ఈ ఉపయుక్తమైన ప్రాజెక్టుకు అయ్యే ఖర్చు లను భరించటానికి ప్రజలు ఉదారంగా ముందుకు వస్తూ వుండటం సంతోషం.

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రిని, ఢిల్లీలో ప్రధానమంత్రిని కలుసుకొనటానికి 500 మంది ప్రతినిధులలో ప్రత్యేక రైలు డిసెంబరు మూడవ వారంలో బయలు దేరనున్నది. బిల్డ్ పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాల కృష్ణారెడ్డి, శ్రీ గనుపాటి రామచంద్రారెడ్డి ఎం. ఎల్. ఎ. ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు.

మునిసిపల్ టీచర్ల జీతాల బకాయిలకు

ప్రభుత్వానికి సింగరాజు రామకృష్ణయ్య విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 14: ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల జీతాల బకాయిల చెల్లింపు విషయమై వెంటనే నిర్ణయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి శాసన మండలి సభ్యుడు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య నేడు విజ్ఞప్తి చేశారు.

ఇబ్బందులలో ఉన్న సోదర ఉపాధ్యాయులకు తోడ్పడడానికి ముందుకు రావలసిందిగా ఉపాధ్యాయ సంఘాల వారికి ఆయన పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం త్వరితగతిని చర్య తీసుకోవడానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు, ప్రభుత్వ చీఫ్‌విప్ వారాలకులకు విజ్ఞప్తి చేయవలసిందిగా ప్రతినిధి వర్గాలను పంపవలసిందిగా ఉపాధ్యాయులను కోరారు.

పురపాలక సంఘాలు టీచింగ్ గ్రాంటులో 50 శాతం చెల్లిస్తున్నామని, జీతాలు చెల్లించవలసిన మిగిలిన బాధ్యత పురపాలక సంఘాలదని ప్రభుత్వం రాస్తే నేడు విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెంలో రాష్ట్ర స్థాయిన షటిల్ బాడ్మింటన్ పోటీలు

కొత్తగూడెం, డిశంబరు 14: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో కొత్తగూడెంపట్టణ కె. సి. బి. పి. హాలులో జనవరి 20వ తేదీ నుండి 24వ తేదీవరకు షటిల్‌బాడ్మింటన్ పోటీలు నిర్వహింపబడుతున్నవి.

ఈ పోటీలను కొత్తగూడెం కాలనీ అధికారుల సంఘం నిర్వహిస్తున్నది. 5 రోజుల పాటు జరుగగల ఈ పోటీలో రాష్ట్రంలోని ప్రముఖ క్రీడాకారులందరూ పాల్గొనగలరని టోర్నమెంటు కార్యదర్శి శ్రీ జి. బాలకృష్ణ తెలియజేశారు.

పురుషుల డబుల్సు, సింగిల్సు, స్త్రీల సింగిల్స్, డబుల్సు, మిక్స్‌డ్‌డబుల్సు, వెటరన్ సింగిల్సు మరియు డబుల్సులో పోటీలు జరుగగలవు.

గత సంవత్సరం రాష్ట్ర చాంపియన్ డాక్టర్ బహదూర్‌హుస్సేన్ మూడు పోటీలలో గెలుపొంది ట్రోఫీలు కైవసం సాధించడం జరిగింది.

మీ చెక్కు తీసుకురండి...



క్షణంలో మీ చెక్కుకి మేం రొఖ్ఖం యిస్తాం

మాకు మీ "కాలం" చాల విలువైనది. మీరు వేచివుండటం, కాలం వృథా చేసుకోవటం, విసుగుచెందటం అవసరం లేకుండా "టెల్లర్ సిస్టమ్"ను మేమే మొట్ట మొదట ప్రవేశపట్టాం.
మా అనుసరణ "టెల్లర్ సిస్టమ్" క్రింద మీరు చెక్కునుయిస్తారు, ఆ కౌంటర్ లోనే మీరు తక్షణం సొమ్మును తీసుకుంటారు.
బ్యాంకింగులో మాకు వున్న సుదీర్ఘమైన అనుభవం, పరిజ్ఞానం ఈ "సిస్టమ్"లో మాకు పరిపూర్ణత సంపాదించేందుకు వీలు కల్పించాయి.
బోరన్లు లేవు, కాలం వృథా చేసే తతంగాలు లేవు,
కౌంటర్ల చుట్టూ తిరగటమనేది వుండదు.

టెల్లర్ సిస్టమ్
క్షణంలో రొఖ్ఖంకోసం
పంజాబ్ నేషనల్ బ్యాంక్
1895 నుంచీ మీకు సేవ చేస్తున్నది

Pradipha—Pa[illegible]

మీ సుఖ సంపదలకు మంత్రం "బంగారం లాంటి పంట, బంగారం లాంటి పంట కోసం పుష్కలంగా నీరు, మరి పుష్కలంగా నీటి కోసం ....
క్రాంప్టన్ పంపు, క్రాంప్టన్ మోటారు, క్రాంప్టన్ స్టార్టరు, యింకా స్విచ్ ఫ్యూజ్"

ఎ.జి. పంపు



మీ పొలంలో ఎ.జి. పంపుగాని లేక క్రాంప్టన్ మోనోబ్లాక్ పంపుగానియీ రెండింటిలో ఏది అవసరమైతే అది పెట్టించే ఏర్పాటు చెయ్యండి. ఎల్ల వేళలా, ఎంత కావలిస్తే అంత నీటిని ధారాళంగా తీసుకోండి. పుష్కలమైన నీటివల్ల పుష్కలంగా పంట పండుతుంది. మీ చేతికి భాగ్యం చిక్కుతుంది. మీ యిండ్లనుండి సంపదలతో కళకళలాడుతుంది.



మోనో బ్లాక్ పంపు

క్లాస్ ఈ మోటారు



క్రాంప్టన్ పంపుతో బాటు క్రాంప్టన్ వారి క్లాస్ 'ఈ' మోటారు గనక బిగిస్తే, యింక వేరే చెప్పాలా? ఎందువల్ల నంటే, క్రాంప్టన్ మోటారు సాంకేతికంగా సర్వోత్తమమైనది. మరీ ముఖ్యంగా మీ అవసరాల్ని దృష్టిలో పుంచుకుని తయారు చేయబడ్డ క్రాంప్టన్ మోటారు మీ భాగ్య వికాసానికి ప్రతీక.

డైరక్ట్ ఆన్ లైన్ స్టార్టరు





స్టార్ డెల్టా స్టార్టరు

మీ మోటారు ఏమాత్రం చెడిపోకుండా, ఎల్ల వేళలా ఆటంకం లేకుండా నడవటం కోసం క్రాంప్టన్ స్టార్టర్‌ని మించినది లేదు. కేవలం క్రాంప్టన్ స్టార్టర్‌లో మాత్రమే సింగిల్ ఫేజింగ్ ప్రివెంటర్ అమర్చబడి ఉండటం వల్ల, ఒక తీగలో నుంచి విద్యుత్తు ప్రవహించటం ఆగిపోవటం తటస్థించినప్పుడు, యిది మోటారును ఆపివేస్తుంది. మోటారు కాలి పోకుండా ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, క్రాంప్టన్ స్టార్టర్, మోటారును కాపాడగల రక్షకుడి లాంటిది. 5 హార్స్ పవర్ మోటారు వరకూ క్రాంప్టన్ డైరక్ట్ ఆన్ లైన్ స్టార్టరూ. 5 నుంచి 15 హార్స్ పవర్ మోటారు వరకూ క్రాంప్టన్ స్టార్ డెల్టా స్టార్టర్ తీసుకోండి.

స్విచ్ ఫ్యూజ్

విద్యుత్ ప్రవాహపు పాదరలో హెచ్చు తగ్గులు ఉండనే ఉంటాయి. విలువైన మీ స్టార్టరు, మోటారు, పంపు యొక్క పూర్తి రక్షణ కోసం క్రాంప్టన్ స్విచ్ ఫ్యూజ్‌నే వాడండి.

క్రాంప్టన్ వారు తయారుచేసే విద్యుత్ పరికరాలు, క్రాంప్టన్ వారికిగల ఎన్నో సంవత్సరాల అనుభవానికి, అసమానమైన సాంకేతిక నైపుణ్యానికి సమానాలు. పూర్తి సమాచారం కోసం, మీ దగ్గరలో నున్న క్రాంప్టన్ విక్రేత దగ్గరకు ఒక్కసారి వెళ్ళండి. అతడు మీకు అన్నివేళలా, అన్ని విధాలుగా సహాయ పడటానికి సిద్ధంగా ఉంటాడు.



Crompton Greaves LIMITED

మీ సుఖ సంపదలకు ఓ మంత్రం
క్రాంప్టన్ విద్యుత్ యంత్రం

ULKA-CG-68 TL

[illegible] బస్తీ బజ, 25 38, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్—3, * బొంబాయి సెంట్రల్ బిల్డింగ్, ఎస్. ఎస్. పి. బోస్ రోడ్, మద్రాసు—1 * అథరైజ్డ్ డీలర్లు: ప్రీమియర్ ఇంజినీరింగ్ కార్పొరేషన్ 183/184, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ * ఉమాదస్త్&సన్స్, దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్, * జనరల్ ఇంజినీరింగ్ కో, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్, * మధుఇంజినీరింగ్ కో., 5/212 మున్సిపల్ బిల్డింగ్స్, బస్టాండు కర్నూలు * ప్రిన్స్ ఎలక్ట్రికల్‌స్టోర్స్, [illegible], నిజామాబాద్ * ఇండ ఇంజినీరింగ్ అండ్ ఎలెక్ట్రిక్ కో., జె. పి. ఎస్. రోడ్, వరంగల్, * లతా ఇంజినీరింగ్ కో., మెట్టుపల్లి., కరీంనగర్‌జిల్లా * [illegible] కొండయ్య, ఉప్మాకోగనజు, కరీంనగర్ * సాగర్ ఏజన్సీస్, బస్టాండు సమీపము, నల్గొండ, అదిలాబాద్‌లో * [illegible] లాల్ (బదర్స్), ఎం.జి రోడ్, అదిలాబాదు, * ఉమ ఇంజినీరింగ్ కో., మున్సిపల్ మెయిన్‌రోడ్, జడ్చర్ల * కిరణ్ ఇంజినీరింగ్ కో., రాజగోపాలాచారి [illegible] విజయవాడ, * కిరణ్ ఇంజినీరింగ్ కార్పొరేషన్, ఎనికేపాడు, విజయవాడ—5., * విజయవాడ [illegible] రేషన్, బ్రోకర్‌పజార్ గుంటూరు, * పద్మజ ఎలెక్ట్రికల్స్, పవర్‌పేట, స్టేషన్‌రోడ్, ఏలూరు * [illegible] ఎలెక్ట్రికల్స్, పెద్దరోడ్, చిత్తూరు, * సుందరరాజులు అండ్ కో., గాంధీనగర్, నెల్లూరు * యునైటెడ్ ఎలెక్ట్రిక్ కో., ఇంధ్రరుల్ రోడ్, [illegible] * [illegible] ఇంజినీరింగ్ క స్టేషన్‌రోడ్, రాజమండ్రి, గూడెం, * పద్మజ ఏజెన్సీస్, 6—ఎ నేతాజీరోడ్, తిరుపతి, * సెట్టాధి కమర్షియల్ సిండికేట్, పెద్దబజార్ స్ట్రీట్, కాకినాడ, * న్యాయత్ర ఇంజినీరింగ్ కో., ఎర్రబాలుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1 * [illegible] జి. పట్టాభిరామ అండ్ కో 51 కాప్సిస్‌రోడ్, మదురై—15. సుబోహార్ బ్రదర్స్, ఎర్రబాలుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1 * అల్ ఇండియా ఎలెక్ట్రికల్స్, 40 ఎర్రబాలుచెట్టిస్ట్రీట్ మదురై—1, * నేషనల్ ఇంజినీరింగ్‌కో., (సెంట్రలేటెడ్ లిమిటెడ్, [illegible] బిల్డింగ్, 272/27 అంగప్పనాయకన్ స్ట్రీట్, మద్రాస్, * డైమండ్ ఇంజినీరింగ్ కో., 6 ఎర్రబాలుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1.

ఆసియన్ క్రీడోత్సవాలు:

స్త్రీల బాడ్మింటన్ పోటీలో జపాన్ కు స్వర్ణపతకం

హాకీ పోటీలో తాయ్‌లండ్‌పై జపాన్ గెలుపు: ఈత పోటీల్లో నూతన రికార్డు

బ్యాంకాక్, డిశంబరు 14: ఇక్కడ ఆసియన్ క్రీడోత్సవాలలో నేడు జరిగిన హాకీ పోటీలో జపాన్, థాయిలండ్‌పై 3—0 స్కోరుతో ఘన విజయం సాధించినది. ఆట ప్రథమార్ధంలోనే జపాన్ రెండు గోలులు సాధించింది.

ఆసియన్ మహిళల బాడ్మింటన్ పోటీలో జపాన్‌జట్టు థాయిలండ్‌పై 3— స్కోరుతో గెలుపొంది స్వర్ణ పతకం సాధించు కున్నది.

జపాన్, థాయిలండ్ జట్లమధ్య జరిగిన హాకీ పోటీలో ఒక థాయిలండ్ ఆటగాడు గాయపడినందున అతనిని బయటకు తీసుకు వెళ్ళారు.

మహిళల 200 మీటర్ల స్ప్రింట్ ఈత పోటీలో జపాన్‌కు చెందిన మొషిమినిషి గవా కొత్త రికార్డు స్థాపించింది.

ఇండోనీసియా—దక్షిణ కొరియాల మధ్య నేడు జరిగిన ఫుట్‌బాల్ పోటీ డ్రాఅయింది. ఏ జట్టుకూడా గోలు చేయలేక పోయింది.

వాటర్‌పోలో పోటీలో నేడు సింగపూర్—థాయిలండ్‌ను 11—0 స్కోరు తేడాతో వోడించింది. నిన్న రాత్రి జరిగిన వాటర్ పోలో పోటీలో భారత్— యిలండ్‌పై 4—3 స్కోరుతో గెలుపొందింది.

4 వేల మీటర్ల సైక్లింగ్ పోటీలో జపాన్ జట్టు భారత్‌ను, థాయిలండ్ ఇరాన్‌ను వోడించి ఫైనల్స్‌కు చేరుకున్నవి. ఈ పోటీ అనంతరం భారత్‌జట్టు కోచ్ ధరమ్‌చంద్ మాట్లాడుతూ జపాన్‌జట్టు భారత్‌కంటే చాలా బలమైనదనీ, అందువల్ల స్వర్ణపతకం పొందే అవకాశాలు భారత్‌కు లేవని చెప్పారు. కాంస్య పతకం కోసం భారత్ ప్రయత్నిస్తుందని ఆయన చెప్పారు.

వాలీబాల్ పోటీలు

పురుషుల వాలీబాల్ పోటీలో నిన్న జపాన్‌జట్టు ఇరాన్‌ను 3—0 స్కోరు తేడాతో వోడించింది.

స్త్రీల వాలీబాల్ పోటీలో తైవాన్‌జట్టు ఇండోనీసియాను 3—1 స్కోరుతో వోడించింది.

ఆసియన్ క్రీడోత్సవాలలో నిన్న జరిగిన 400 మీటర్ల స్త్రీల పోటీలో భారత్‌కు చెందిన కమల్‌జీత్‌సంధు స్వర్ణపతకం పొందారు. కమల్‌జీత్ ఇజ్రేల్‌కు చెందిన అవివాబలోస్‌ల 57.3 సెకన్లలో ఈ పోటీ పూర్తి చేశారు. ఈ పోటీద్వారా కమల్‌జీత్ ఈ పోటీలో గెలిచినట్టు తీర్పు చెప్పబడింది.

వాటర్ పోలోపోటీలో భారత్ థాయ్‌లాండ్‌ను 4—3 స్కోరుతో వోడించింది. ఆట ప్రథమార్ధంలో భారత్ 2—0 స్కోరు ఆధిక్యతతోవుంది. కాని ద్వితీయార్ధంలో స్కోరు 3—3 అయింది. తరువాత భారత్ 4—3 స్కోరుతో పోటీలో గెలిచింది.

కుస్తీపోటీల్లో నాగ్గిరాన్ (100 కిలోలు) స్వర్ణపతకం పొందారు.

90 కిలోల వర్గాలలో ఇరాన్‌కు చెందిన జకరియాన్‌కు స్వర్ణపతకం, భారత్‌కు చెందిన జీత్‌సింగ్‌కు రజత పతకం లభించినవి.

68, 74, 82 కిలోల వర్గంలో వోం ప్రకాశ్, ముక్తియార్ సింగ్, నేత్రిపాల్‌లకు కాంస్య పతకాలు లభించినవి.

ఇరాన్‌కు 6 స్వర్ణపతకాలు, 2 రజత పతకాలు, ఒక కాంస్యపతకం లభించినవి. జపాన్‌కు నాలుగు స్వర్ణపతకాలు, అయిదు రజత పతకాలు, ఒక కాంస్య పతకం లభించినవి.

62 కిలోల వర్గంలో ఇరాన్, జాపనీస్ వస్తాదు లిరువురికీ స్వర్ణపతకాలు ఇచ్చారు.

స్త్రీల 1500 మీటర్ల ఫైనల్స్‌లో ఇజ్రేల్‌కు చెందిన హనాసెజఫీ స్వర్ణపతకం పొందారు.

స్త్రీల షాట్‌పుట్‌లో దక్షిణకొరియాకు చెందిన ఒక జాబయిక్ స్వర్ణపతకం పొందారు.

రైఫిల్ షూటింగ్ పోటీలో దక్షిణ కొరియాకు చెందిన షిన్‌హాయిన్ రూ స్వర్ణ పతకం పొందారు. థాయ్‌లండ్‌కు చెందిన ఫ్రాంగ్‌ఫింగ్ రజత పతకాన్ని, తైవాన్‌కు చెందిన వు హాన్‌యూన్ కాంస్య పతకం పొందారు.

బాక్సింగ్ ఫెదర్‌వెయి సెమి ఫైనల్స్ పోటీలో భారత్‌కు చెందిన ఎం. వేణు పాకిస్తాన్‌కుచెందిన నమీద్ మిర్‌పై గెలుపొందాడు.

వడవ వందాలలో బర్మా ప్రథమ స్థానం పొందినది. భారత్‌కు అయిదవ స్థానం లభించింది.

200 మీటర్ల పురుషుల ఈత పోటీలో జపాన్‌కు చెందిన కె. ఇనాసకి స్వర్ణ పతకం పొందారు. స్త్రీల వంద మీటర్ల పోటీలో జపాన్‌కు చెందిన కె. గోషి ప్రథమ స్థానం పొందినది. పురుషుల 100 మీటర్ల ఈత పోటీలో జపాన్‌కు చెందిన కె. కోజాకి కొత్త రికార్డు స్థాపించాడు.

సైకింగ్ పోటీలు

4 వేల మీటర్ల టీమ్ సైక్లింగ్ పోటీలో భారత్, జపాన్, తాయ్‌లెండ్, ఇరాన్‌లు సెమి ఫైనల్స్‌కు చేరుకున్నవి.

1000 మీటర్ల సైక్లింగ్ పోటీలో జపాన్‌కు చెందిన ఇనాసకి 1 నిమిషం 1.59 సెకన్లలో పోటీ పూర్తిచేసి స్వర్ణ పతకం పొందాడు. దక్షిణ కొరియాకు చెందిన కిమక్వాంగ్‌కు రజత పతకం, మలేసియాకు చెందిన ఇబ్రహీం దావూద్‌కు కాంస్య పతకం లభించాయి.

భారత్ - ఇంగ్లాండ్ బాలుర క్రికెట్ పోటీ డా

బొంబాయి, డిసెంబర్ 14— ఇక్కడ భారత్, ఇంగ్లండ్ బాలురమధ్య జరుగుతున్న రెండవ క్రికెట్ పోటీ నిన్న డ్రా అయింది.

స్కోరు వివరాలు :— ఇంగ్లాండ్ బాలుర జట్టు : మొదటి ఇన్నింగ్స్ 6 వికెట్ల 381 పరుగులు డిక్లేర్.

భారత బాలుర జట్టు మొదటి ఇన్నింగ్స్: పి. రహీమ్ 30, ఆర్. వాట్స్ 20, ఎస్. పడ్కర్ 1, ఎం. దాస్ 59, పి. బ్రాబాయ్ 8, ఆర్. బోర్కర్ 42, ఆనల్ మాథుర్ 16, ఎం. ఇక్బాల్ 25, ఎం. బాట్లా (నాటవుట్) 27, వి. హరిహరన్ 12, ఎ. ధక్కర్ 16, అదనపు పరుగులు 32. మొత్తం 291.

వికెట్ల పతనం— 1—66, 2—70, 3—72, 4—91, 5—163, 6—193, 7—223, 0—244, 9—265.

ఇంగ్లాండ్ రెండవ ఇన్నింగ్స్ కూపర్ 19, బార్కెకి (నాటవుట్)44, కార్లర్ 4, ఎ. స్టీవార్ట్ 16, అదనపు పరుగులు 7, మొత్తం 3 కి 130 పరుగులకు డిక్లేర్.

వికెట్ల పతనం 1—26, 2—36, 3—130.

భారత్ బాలురజట్టు రెండవ ఇన్నింగ్స్: రమేష్ 0, వాట్స్ . పడ్కర్ 6. ఎం: దా 0, ఎ. మహ్మద్ (నాట ట్) 41, జ్ఞాబాయ 17, బోర్కె 12, ఎం. ఇక్బాల్ 17, బ ట్లా (నాటవుట్) 0. అదనపు పరుగులు 19, మొత్తం 6 కి 112.

వికెట్ల పతనం 1—0, 2—8, 3—9. 4—9, 5—34, 6—67.

—:o:—

రాజకీయ రంగంలో విపరిణామాల నివారణాశక్తత

త్వరలో జాతీయ సదస్సు ఏర్పాటుకై సన్నాహాలు

న్యూఢిల్లీ, డిశంబరు 14 : దేశ రాజకీయాలలో ప్రమాదకరమైన పరిణామాలు రాకుండా నివారించడానికి నిర్దిష్టమైన ఒక కార్యాచరణ పథకాన్ని రూపొందించేందుకు వచ్చే రెండు మూడు మాసాలలో విస్తృత ప్రాతిపదికపై జాతీయ సదస్సు ఇక్కడ ఏర్పాటుచేయబడుతున్నది.

ఢిల్లీ శాంతిసాధన సంస్థ ఆధ్వర్యాన పౌరుడు—ప్రజాస్వామ్యం అనేఅంశంపై నిన్న ఇక్కడ జరిగిన గోష్ఠిలో ప్రైవ్రతిపాదన వచ్చింది. దీన్నిపక్షలంతా బలపరిచారు.

జాతీయ సదస్సు ఏర్పాటుకు సన్నాహక సంఘాన్ని ఏర్పాటుచేయాలని ఈగోష్ఠి అంగీకరించారు.

ఈ సదస్సులో పాల్గొనేందుకు యూనివర్శిటీ అధ్యాపకులను, విద్యార్థి ప్రతినిధులను, సర్వోదయ, సాంఘిక సేవా కార్యకర్తలను, రాజకీయ పక్షాల నాయకులను ఆహ్వానించాలని కొంతమంది వక్తలు సూచించారు. జాతీయ సదస్సు నిర్ణయం విషయమై నేజోరేపో ప్రకటన వెలువడుతుంది.

—:o:—

బస్సు బోల్తాపడి 24 మంది గాయాలు

కొయ్యాయం, డిసెంబరు 14 : ప్రయాణికుల బస్సు ఒకటి నిన్న మధ్యాహ్నం గంగవినూపంలో బోల్తాకొట్టి ఒక పొలంలో పడిపోయినందున 24 మంది గాయపడ్డారు. ఇద రికి బలమైన గాయాలు తగిలాయి.

పశ్చిమాసియాలో అంతరాతీయ శాంతిదళం

జోర్డాన్ రాజు హుస్సేన్ సూచన

వాషింగ్టన్ డిశంబరు 14 :

పశ్చిమాసియాలో జోరాటం శాశ్వతంగా విరమించబడేందుకు అంతర్జాతీయ శాంతిదళాలను నియమించడం ఒక్కటే మార్గమని జోర్డాన్ రాజు హుస్సేన్ సూచించారు.

రాజు హుస్సేన్ గత వారంలో ఇక్కడ అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌ను కలుసుకొని పశ్చిమాసియా సమస్యపై సంభాషణలు జరిపారు.

పశ్చిమాసియాలో నియమించే అంతర్జాతీయ శాంతిదళాలలో అమెరికా, రష్యాల దళాలుకూడా ఉండవచ్చునని మొన్న ఇక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన సూచించారు.

పశ్చిమాసియాలో గౌరవప్రదంగాను, న్యాయసమ్మతంగాను శాంతి స్థాపించడానికి అమెరికా గట్టి కృషి చేయాలని హుస్సేన్ అన్నారు.

తమకు ఆయుధ సహాయం పెంచాలని నిక్సన్‌కు విజ్ఞప్తి చేశానని, పశ్చిమాసియాలో శాంతి కొరుతుంటే ఇజ్రేలీలు 1967 భద్రతా మండలి తీర్మానాన్ని విధిగా ఆమోదించి అమలుపరచాలని ఆయన అన్నారు.

ఆక్రమిత అరబ్ భూభాగాలనుంచి ఇజ్రేల్ ఉపసంహరించుకొనాలని, అందుకు ప్రతిగా ఇజ్రేల్‌కు శాశ్వతమైన సరిహద్దులు నిర్ణయించి, ఆరబ్బులు ఇజ్రేల్ ఉనికిని అంగీకరించాలని భద్రతామండలి తీర్మానంలో పేర్కొనబడింది.

అంతర్జాతీయ శాంతిదళం నియామకం గురించి హుస్సేన్ చేసిన సూచనను అమెరికా ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని అధికార వర్గాలవారు తెలియజేశారు.

మోషేడయాన్ తిరస్కృతి

జోర్డాన్‌రాజు హుస్సేన్ సూచించిన అంతర్జాతీయశాంతిదళం తమదేశంలో నియమించబడటానికి అంగీకరించబోమని ఇజ్రేల్‌రక్షణ మంత్రి మోషేడయాన్ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రస్తుతం ఇజ్రేల్ ఆక్రమించుకున్న భూభాగాలను నిస్సైనిక మండలాలుగా చేయాలన్న ప్రతిపాదనను కూడా ఆయన వ్యతిరేకించారు.

మోసేడయాన్‌కూడా నిన్న వాషింగ్టన్‌లో అమెరికా నాయకులతో సంభాషణలు జరిపారు.

ఇజ్రేల్ సరిహద్దుల రక్షణకు ఇజ్రేలీ దళాలేచాలునని, ఇతరమైన ఎలాంటి సైనిక దళాలు తమకు అవసరం లేదని ఆయన చెప్పారు.

ఇజ్రేల్ తన సైనిక శక్తి నిలుపుకొనడానికి ఆయుధ సహాయం పెంచవలసిందిగా తాను నిక్సన్‌కు, ఇతర అమెరికా నాయకులకు విజ్ఞప్తి చేశానన్నారు.

అరబ్బులతో శాంతి సంభాషణలు పునః ప్రారంభించక పోవడానికి గల కారణాలను వివరిస్తూ తన తలపై తుపాకి ఎక్కుపెట్టి ఒడిపుండగాగాని లేదా ఐక్య రాజ్యసమితి జోక్యంచేసుకునే పద్ధతిలోగాని సంప్రతింపులకు సిద్ధంగా లేనని డయాన్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ శాంతి సాధన దళాల ద్వారా తమకు అసంతృప్తి కరమైన అనుభవం కలదని ఆయన తెలిపారు.

సమితి సేనలు మీ భూభాగంలో వుండడానికి అంగీకరిస్తారా అన్న ప్రశ్నకు డయాన్ సమాధానమిస్తూ "అంగీకరించం, వాటిని మేము ఏమి చేసుకోవాలి అని ఎదురు ప్రశ్నించారు.

"అవి మాపై పర్యవేక్షణ జరుపవక్కరలేదు. నిస్సైనిక మండలాలను కూడామేము గుర్తించబోము, అని కూడా ఆయనఅన్నారు.

ఇతోధికమైన ఆయుధ సహాయం దేనికి అని విలేకరులు ప్రశ్నించారు.

డయాన్: "మా కోర్కెలను సాధించుకొనడంలో మేము బలహీన స్థితిలో వుండదలచడం లేదు. సంప్రతింపులు జరిగే పక్షంలో మేము సైనికంగా బలీయమైన స్థానంలోనే వుండదలిచాము. అవసరమైతే మళ్ళీయుద్ధం చేయడానికి వెనుదీయం.

మోసేడయాన్ నిన్న వాషింగ్టన్ నుంచి టెల్‌అవీవ్ తిరిగి వచ్చారు. నిక్సన్‌తో తాను జరిపిన చర్చలను గురించి ప్రధానిశ్రీమతి గోల్డామీర్‌కు వివరించారు.

పారిస్‌లో జోర్డాన్ రాజు చర్చలు

పారిస్, డిశంబరు 14: జోర్డాన్ రాజు హుస్సేన్, ఫ్రెంచి విదేశాంగమంత్రి మారిస్ స్కూమన్‌లు నిన్న ఇక్కడ జారింగ్ చర్చలు పునఃప్రారంభించే సమస్యపై సంభాషించారు.

అరాఫత్ సూచన

ఇజ్రేల్ ప్రజాస్వామ్య యుతమైన, యూదుమతేతరమైన, లౌకిక రాజ్యంగా రూపొందాలని పాలస్తీనా గెరిల్లా సంస్థ నాయకుడు యాసర్ అరాఫత్ ఇటీవల అమ్మాన్‌లో ఒక ఇంటర్వ్యూలో సూచించారు.

ఇజ్రేల్‌లో ఆరబ్బులే మెజారిటీగా వుండాలన్న భావం తమకు లేదని, ప్రజాస్వామ్య పద్ధతిలో అధికారాన్ని యూదులు, ఆరబ్బులు పంచుకొనడానికి తమకు అభ్యంతరం లేదని ఆయన చెప్పారు.

గెరిల్లా పోరాటం

బేరూట్, డిశంబరు 14: జోర్డన్‌లో పరిస్థితులు మెరుగు పడకపోతే తాము గెరిల్లా పోరాటం ప్రారంభించగలమని పాలస్తీనా కమాండోలు ప్రకటించారు.

గెరిల్లా పోరాటాన్ని ఇతర అరబ్ దేశాలకు కూడా విస్తృతం చేయగలమని కమాండోల ప్రతినిధి చెప్పినట్లు పతా పత్రిక ప్రకటించింది.

మెండోజాకు మానసిక వ్యాధి

వైద్యుల పరీక్షలనకు మనిలాకోర్టు ఉత్తర్వు

మనిలా, డిశంబరు 14 : పోప్‌పాల్ ఇటీవల ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనపై హత్యాయత్నం చేసిన బెంజమిన్ మెండోజాఅనే వ్యక్తిని మానసిక వ్యాధి నిపుణులైన వైద్య బృందం పరిశీలనకు పంపాలని కోర్టు నిన్న ఉత్తర్వు చేసింది.

మెండోజా మానసికమైన వ్యాధితో ఉన్నాడని అందుచేత అతడు చేసిన హత్యాప్రయత్నం ఉద్దేశపూర్వకమైనది కాదని, మెండోజా తరపు న్యాయవాది వాదించగా పాసే నగరకోర్టు న్యాయమూర్తి ఫెడ్రో బాటిస్టా పై విధంగా ఉత్తర్వు చేశారు.

రు.2750000 గెలవండి!
రాజస్థాన్ 1వ ప్రైజు ... 1000000
హర్యానా 1వ ప్రైజు ... 1000000
ఉత్తరప్రదేశ్ ... 750000
అన్ని రాష్ట్రములకు లాటరీ టిక్కెట్లు మా వద్ద లభించును.
ఒక టిక్కెట్ రు. 1/- పోస్టేజి అదనం.
అన్ని రాష్ట్రముల 25 టిక్కెట్ల పెట్టె ఖరీదు రు. 35. పోస్టేజి ఉచితం.
ఎం.ఒ./పోస్టల్ ఆర్డరు పంపండి.
PRAMILA AGENCY
All States Authorised Lottery Dealers,
4, Kuppu Muttu Mudali St., Triplicane, Madras-5.

ది అలంపూరు సహకార భూమి తనఖా బ్యాంకు లి.,
నెంబరు L. D. 10 అలంపూరు
సెక్షన్ 104 రూల్ 53(2) (3)
ఆంధ్రప్రదేశ్ సహకార సంఘములు ప్రకారము

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయునది యేమగా—మహబూబు నగరు జిల్లాలో అలంపూరు తాలూకాయందుగల వల్లూరు గ్రామ వాస్తవ్యులగు శ్రీ సాయిరెడ్డిగారి పెద్ద గోపాల్‌రెడ్డి, తండ్రి శ్రీ పుల్లారెడ్డి గారు. వల్లూరు గ్రామములోని తన వ్యవసాయ భూమి సర్వే నంబర్లు 240/ఎ 141/బి, 142/బి, 125, 126, 233, 658/ఎ 530, 209 మరియు 210 గల వాటిని అలంపూరు సహకార భూమి తనఖా బ్యాంకు యందుతనఖాపెట్టి అప్పుతీసుకొనియున్నాడు. కాని అట్టి అప్పును యింత వరకు తిరిగి చెల్లించలేదు. కావున పై తెలుపబడిన వల్లూరు గ్రామములోని వ్యవసాయ 'భూములను వల్లూరు గ్రామములో జనవరి 9వ తేదీ, 1971 సంవత్సరమున సాయంత్రం 2—00 గంటలకు వేలము చేయబడును. మరియు అట్టి వేలం ఎక్కువ పాడినవారికి ఇవ్వబడును.

(సం.) రిజియూ జుదీన్ హుస్సేన్,
పేట్ ఆఫీసర్/కో ఆపరేటివ్ సబ్—రిజిస్ట్రార్,
భూమి తనఖా బ్యాంకులు,
మహబూబునగరు.

నోటు:—వేలము పాడదలచిన వారు, ఇందుకు సంబంధించిన విషయములను గురించి అలంపూరు భూమి తనఖా బ్యాంకు కార్యదర్శిగారితో స్వయంగాగాని, లిఖిత పూర్వకముగాగాని, సంప్రదించ గలరు.

మరిలగానే మరిల్లగాని
కోకోమాల్టిన్
సరియగు. బలవర్ధకమైన ఆహారము
పన్ను పుల్లల్లనుండు
ఆరోగ్యవంతగాను,
ఉల్లాసంగాను
ఊరుతుంది

ఉచితము
ప్రతి 400 గ్రాముల డబ్బాలో రెండు క్రొత్త రకమైన వస సంతర్పణ గ్లాసులు ఇవ్వబడుతున్నాయి.
కోకో మాల్టిన్ లేబొరేటరీస్
ప్రొప్రైటర్స్ కేడరింక్ ప్రైవేట్ లిమిటెడ్,
46, పూసారోడ్, న్యూ ఢిల్లీ-5.



ఎచ్చటికి వెళినా, ఏ ఋతువునైనా సుఖంగా గడుపుటకు
హెచ్చు శక్తి వంతమైన పోర్టబుల్ ఆల్ వేవ్ ట్రాన్సిస్టర్ రేడియోలలో మొదట ఎన్నికచేయదగినవి. ఇంటా బయటా వాడుటకు — మంచి బహుమతిగా యిచ్చుటకు అద్భుతమైనది.
ఉత్పత్తిదారు :
ఇండియన్ ప్లాస్టిక్ లి॥
లోటస్ హౌస్, 33.ఎ, మెరైన్ డ్రైవ్
బొంబాయి 20.

బెంగాల్ లో వైరాగ్యాలు: ఇద్దరు పోలీసులుసహా ఐదుగురుహత్య

కలకత్తా, డిసెంబర్ 14: పశ్చిమ బెంగాల్‌లో నిన్న వివిధ ప్రాంతాలలో జరిగిన దౌర్జన్యాలలో ఇద్దరు పోలీసులు సహా ఐదుగురు పోయారు. మరో ఆరుగురు గాయపడ్డారు. వీరిలో ముగ్గురు కానిస్టేబుల్స్ ఉన్నారు.

జోరాబగన్ ప్రాంతంలో పూమూలదుస్తులలో ఉన్న నలుగురు కాన్‌స్టేబుల్స్‌పై నిప్పుతైట్లు కొందరు దాడిచేసి. ఒక కాన్‌స్టేబుల్‌ను కత్తితోపొడిచి పంపినట్లు పోలీసు అధికారి ఒకరు చెప్పారు. ఇనుప కడ్డీలతో దెబ్బలు తగలగా మరో కానిస్టేబుల్‌ను ఆసుపత్రితో చేర్చారు.

హావురా పోలీస్ కంట్రోల్ రూముకు అందిన మరో కాన్‌స్టేబుల్‌ను హావురాలోని బగవా ప్రాంతంలో నిన్న ఉదయం దుండగులు కత్తితోపొడిచి చంపారు.

తొల్లగుంజి ప్రాంతంలో ఒక వైర్లెస్ వ్యాన్‌పై కొందరు పక్కతైట్లు దాడిచేయగా పోలీసులు కాల్పులు జరిపారు; ఒక దుండగుడు గాయపడ్డాడు. 27 మందిని అరెస్టు చేశారు.

24 పరగణాల జిల్లాలో నోపారా ప్రాంతంలో మార్క్సిస్టు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల మధ్యతు దారుకు మధ్య జరిగిన సంఘర్షణలో ఎదుగురు గాయపడ్డారు.

జోరాసగన్ ప్రాంతంలో పోలీసులపై బాంబులను రువ్వుతున్నవారిలో ఒకని చేయి కాలిపోయింది. సరిగా అతడు బాంబు విసిరే సమయంలో పోలీసులు కాల్పులు జరుపగా ఒక గుండు ఆ బాంబుకు తగిలి అది ప్రేలిపోయింది కాని, అతడు పారిపోయాడు.

ఉత్తర కలకత్తాలోని వివిధ ప్రాంతాలలో నిన్న 149 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

కేరళ లాటరీ ఫలితాలు

కొచ్చి , డిసెంబరు 14 : క్రిస్మస్ సందర్భంగా కేరళ ప్రభుత్వం వారిచే బ్రహ్మాండలాటరీలో ప్రత్యేక బహుమతి రు. లక్షలు ఎ.జె. 118546 నెంబరుగలటికెట్‌కు లభించింది.

లాటరీలో మొదటిమూడు బహుమతులు ఈ దిగువ నెంబర్లగల టికెట్లకు లభించినవి: ప్రథమ బహుమతి 2 లక్షలు— ఎ.జె. 816781, రెండవ బహుమతి (1 లక్ష) ఎ. జె. 148444, మూడవ బహుమతి (50వేలు) ఎ. కె. 113976


టీవియస్ రిట్రెడింగ్
మీ టైరులకు సరిక్రొత్త కళ
సరిక్రొత్త మన్నుగడ
ఇస్తుంది

టివియస్ రిట్రెడులు బాగా అందంగా వుంటాయి—కాని రిట్రెడింగులో మేము తీసుకొనే శ్రద్ధ జాగ్రత్త దానిని అందగించేయటానికే కాదు, విశిష్టతమమైన పనితనముతో అదనపు మైలేజీనిచ్చి లాభదాయకంగా వుంటుంది.

మీరు మాకు ఇచ్చే ప్రతి టైరూకూడా రెడ్‌ను వదులుచేసే ఇసుక రేణువులు తర బాహ్య పదార్థాలు లేకుండా జాగ్రత్తగా రెండుసార్లు పరీక్షకు గురియబడుతుంది. టివియస్ సంస్థలో పనిచేసే అర్హతలను పొందిన సాంకేతిక నైపుణ్యాలు అత్యాధునికమైన మెషినులమీద పనిచేస్తారు. ఇది మీకు తెలుసా? బాగా మన్నుటానికి టివియస్ క్యామెల్ బ్యాక్‌ను తమంతట తామే స్వంతంగా తయారుచేసుకుంటారు.

టివియస్ రిట్రెడ్డులు ఇతరవాటికంటే మీరు చెల్లించే ప్రతి ఒక్క రూపాయికి అధికంగా మైలేజీనిస్తాయి.

భారతదేశంలో పెద్ద రిట్రెడ్ వ్యాపారస్థులు.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
బెంగళూరు-కోయంబత్తూరు-కలుసేరి-మదరాసు- పదుక్కోటై-సేలం-శికిందరాబాదు-తిరునవేలి-విజయవాడ.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226